


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 30 జనవరి 2026

పేజీలు 12




నాణ్యమైన విద్యను అందించడమే

## ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- ద్విచక్ర వాహనంలో తిరుగుతూ అభివృద్ధి పనుల పరిశీలన

**చిత్తూరుప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ద్వారా స్థానికులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరుకు మంజూరైన కేంద్రీయ విద్యాలయం 2025-26 అకడమిక్ సంవత్సరం నుంచి అద్దెభవనంలో ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. అంతకు ముందు ఎమ్మెల్యే బీవీ రెడ్డి కాలనీ నుంచి ద్విచక్ర వాహనంలో హై రోడ్డు, గాంధీ రోడ్డులో వెళుతూ రోడ్డు నగరం లోని పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. సంతపేటలో స్థానికులతో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులు చేస్తున్నామని, లైట్లు వేశామని, రోడ్లు వేస్తున్నామని, నీళ్లు ఇచ్చామని, ఇక్కడ ఉన్న చెత్త కొండను తొలగిస్తున్నామని,

మిగతా 2లో..





## కలెక్టర్ సారూ.. మా కుటుంబాన్ని ఆదుకోండి

కుటుంబ పెద్ద మృతితో సతమతమవుతున్న భార్యపిల్లలు

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ధర్మపురి పంచాయితీ దళిత కులమునకు చెందిన గుర్రప్ప కుమారుడు గంగాధర అనే యువకుడు గత మూడు నెలలకు క్రితం తుఫాను సమయం లో కూలీ పనికి వెళ్ళినప్పుడు ప్రమాదవశాత్తు అతనిపై గోడవిరిగి పడి అక్కడికక్కడే మృతి చెందాడు.ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.తండ్రి లేని కారణం చేత తల్లిని తన కుటుంబాన్ని అయనే పోషించేవాడు.ఎటువంటి పొలము గాని,ఆదాయం గాని లేదు.ఇతని మరణం చేత ఆ కుటుంబం వీధిన పడింది. మృతుని భార్య కూడా చిన్న వయసులోనే వివాహం చేయడంవలన కష్టపడే శక్తి కూడా లేదు.పిల్లలు,ఒక అబ్బాయికి 9 సంవత్సరాలు,ఇంకో అబ్బాయికి 6 సంవత్సరాలు.మృతుడు మరణించక ముందు స్వయం సహాయక గ్రూపులలో అప్పులు చేసి ఉన్నాము ఆ అప్పులు తీర్చమని ఒత్తిడి వస్తున్నదని,ఎటువంటి ప్రమాద బీమాలు కూడా చేయలేదు అంతటి స్తోమతగాని,చదువు కానీ తమ భర్తకు లేదని,ఈ కారణం చేత తమ కుటుంబం రోడ్డున పడిందని,జిల్లా కలెక్టర్ గారు తన కుటుంబాన్ని ఆదుకోవాలని, ప్రభుత్వం నుండి ఏదైనా సహాయం వచ్చే విధంగా చర్యలు తీసుకొని,తమ కుటుంబాన్ని కాపాడాలని తమ భర్త చనిపోయినప్పుడు వచ్చిన అధికారులు కానీ నాయకులు కానీ ఇప్పటివరకు తమ వైపు రాలేదని.తమ కుటుంబం పై దయవుంచి పేద దళితులమైన తమను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



5లో

- కల్తీ నెయ్యితో రూ.234 కోట్లు జగన్ అండ్ కో దోచేశారు..

ఇప్పటికైనా తప్పు ఒకప్పుకుని స్వామివారి భక్తులకు జగన్ అండ్ కో క్షమాపణలు చెప్పాలి..

టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు

భక్తుల మనోభావాలపై జగన్ రెడ్డి, వైసీపీ నేతలకు

## ఏమాత్రం గౌరవం లేదు..





## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భీష్మ ఏకాదశి సందర్భంగా గ్రామోత్సవం

వివరాలు 8లో

## అక్రిడేషన్ కమిటీ మొదటి సమావేశం నిర్వహించిన కలెక్టర్


**తిరుపతిజిల్లాలో, మేజర్ న్యూస్ :** జిల్లాలో అర్హత కలిగిన మీడియా ప్రతినిధులకు అక్రిడేషన్ మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో 2026-27 రెండు సంవత్సరాల కాలపరిమితితో అక్రిడేషన్లను మంజూరుకు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ

మిగతా 5లో..



సచివాలయాల దొంగతనాలతో

## గుడిపాలలో కలవరం





**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండలంలో వరుసగా జరుగుతున్న సచివాలయాల దొంగతనాలు గ్రామాల్లో కలవరం రేపుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో సచివాలయాల తలుపుల తాళాలు పగులగొట్టి లోపల ఉన్న విలువైన సామగ్రిని దొంగలు ఎత్తుకెళ్లడం పరిపాటిగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలకు కీలక సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాలే భద్రత లేకుండా మారడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా నిన్నటి రాత్రి కుప్పిగానిపల్లి గ్రామ సచివాలయంలో జరిగిన దొంగతనం ఘటన వెలుగులోకి రావడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అదేవిధంగా మూడు రోజుల క్రితం ఇదే మండలంలో పెయిన్ పల్లి సచివాలయానికి దొంగలు పడి

మిగతా 2లో..

## నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం

మొదటిపేజీ తరువాయి



కేంద్రీయ విద్యాలయం వస్తుందని చెప్పారు. అనంత రం కల్వకుంట నుంచి వచ్చే శుద్ధి నీటి నిల్వ కోసం సంతపేటలో నిర్మిస్తున్న సంపు నిర్మాణ పనులను పరి శీలించారు. ఈ కార్యక్రమం లో ఎంహెచ్వో డా. లోకేష్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, 46వ డివిజన్ ఇంచార్జ్ సురేష్ నాయుడు, తెదేపా నాయకులు ఈశ్వర్, మధు, సురేష్ సంతపేట డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయాల దొంగతనాలతో గుడిపాలలో కలవరం

మొదటిపేజీ తరువాయి



సుమారు లక్ష రూపాయల విలువైన కంప్యూటర్ సామాగ్రిని ఎత్తుకు వెళ్లడం జరిగిందన్నారు . ఇదే గ్రామంలో సుమారు ఆరు నెలల క్రితం రైతు భరోసా కేంద్రంలో టీవీతో పాటు పలు పరికరాలు దొంగతనం జరగడం గమనార్హం. అంతేకాకుండా ఏఎల్ పురం, నారగాళ్లు, మారకాల కుప్పం గ్రామాల్లో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నట్టు సమాచారం. వరుస దొంగతనాలపై పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుని నిందితులను వెంటనే పట్టుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్సీ ఎస్టీలు అంటే అంత చులకనా?

- మానిటరింగ్ కమిటీకి దుమ్మా కొట్టిన అధికారులు
- ఎంఆర్ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన కమిటీ సభ్యులు
- సమావేశానికి దుమ్మా కొడితే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం.. ఎం ఆర్ ఓ



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎం ఆర్ ఓ కార్యాలయం లో గురువారం11:30 నిమిషాలకు ఎం ఆర్ ఓ రాము అధ్యక్షతన జరగాల్సిన ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశానికి అధికారులు చాలామంది దుమ్మా కొట్టారని కమిటీ సభ్యులుకార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని పంచాయతీలోని మా ఎస్సీ ఎస్టీ సభ్యులు ప్రతి నెల మానిటరింగ్ కమిటీ సమావేశానికి హాజరై మా సమస్య పరిష్కరించాలని అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. అయితే అధికారులే కమిటీ సమావేశాలకు హాజరు కాకపోతే మా గోడు వినే వారెవరు, ఎస్సీ ఎస్టీలు అంటే ఎందుకు ఇంత చిన్నచూపు అని, మా సమస్య లు పరిష్కరించే వారు ఎవరని ఎం ఆర్ ఓ ను ప్రశ్నించారు. ఎం ఆర్ ఓ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ మండలంలోని అన్ని అధికారులతో ఎస్సీ ఎస్టీ మార్నింగ్ కమిటీ సభ్యులు ఐదు మందితో కలిపి ఒక కమిటీ ఏర్పాటు చేస్తామని ఎవరైనా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశానికి అధికారులు గై హాజరైతే వారి పైన కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఆ తర్వాత జరిగిన ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కమిటీ ఉపాధ్యక్షులు కంగా నెల్లూరు వెంకటరమణ మాట్లాడుతూ ఎం ఆర్ ఓ ఆఫీస్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం పక్కనున్న టీ దుకాణము నిర్వహిస్తున్న భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉందా ప్రైవేటు దా, అంబేద్కర్ భవనం ముందున్న అంగడి రూములకు నెల నెల అద్దె ఎంత వసూలు చేస్తున్నారు సంవత్సరానికి అంగడి రూముల వల్ల ఎంత ఆదాయం వస్తున్నది టౌన్ లో ఎన్ని మున్సిపాలిటీ వారు పబ్లిక్ టాయిలెట్ ను ఏర్పాటు చేశారు ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారు దానికి సంబంధించిన పూర్తి వివరాలు వచ్చే నెలలోని ఎస్సీ ఎస్టీ మోనిటరింగ్ కమిటీ సమావేశంలో తెలపాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పనింద్ర, ఎస్సై రమణ, వీఆర్వోలు, అధికారులు కమిటీ సభ్యులు అశోక్, నరసింహులు, శంకర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరణిచే పలు రోడ్లకు భూమిపూజ



**తిరుపతి, మేజర్ న్యూస్:** నగరంలోని మూడు, ఐదు, ఏడు డివిజన్ల పరిధిలో సిసి రోడ్లు, డ్రైయినేజి కాలువ, కల్వర్ట్ లకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం భూమి పూజ నిర్వహించారు. మూడవ డివిజన్ లోని గరుడాద్రినగర్ లో 47.35 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భూమి పూజ చేశారు. అలాగే ఐదవ డివిజన్ పరిధి కొర్లగుంటలోని ప్రశాంత్ హైస్కూల్ వద్ద 23.30 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భూమిపూజ చేశారు. అలాగే వినాయక గుడి వద్ద 18.40 లక్షలతో నిర్మించే కల్వర్ట్ కు కూడా ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. కాగా ఏడవ డివిజన్ పరిధి కొర్లగుంటలోని చంద్రశేఖర్ రెడ్డి కాలనీలో 12 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు, డ్రైయిన్ కు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భూమి పూజ చేశారు. నగరంలో నిర్మించతలపెట్టిన సిసిరోడ్డులు, డ్రైయినేజీ కాలువలను నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా నగరంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఆయన తెలిపారు. నగరంలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ ఎస్ కే బాబు, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీ కృష్ణ యాదవ్, మాజీ కౌన్సిలర్ నాగభూషణం, రామ యాదవ్, పోటుకూరి ఆనంద్, చలపతి, జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, కొండా రాజమోహన్, రమేష్ నాయుడు, దూది శివ, ఆళ్వార్ మురళీ, శిరీషా, సాయి కుమార్, రాజేష్ అచ్చారి, బాబ్జీ, సుధాకర్, ఎస్ ఈ శ్యాంసుందర్, ఈఈ తులసి కుమార్, డిఈ లలిత తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఇంజినీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ డా.సునీల్ రాజ్




**కుప్పం,మేజర్ న్యూస్:** కేంద్ర నైపుణ్యాభివృద్ధి ఉపాధి శాఖ,విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరిని కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడం పై దృష్టి సారించిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల పై విస్తృతంగా చర్చించడం జరిగిందని తెలిపారు. విద్యారంగంలో 25 సంవత్సరాల సేవలు పూర్తి చేసుకున్నందుకు కుప్పం ఇంజినీరింగ్ కళాశాలను ఈ సందర్భంగా మంత్రి అభినందించారని చెప్పారు. అలాగే (పిఎంకెవివై) దశ--1, దశ--2లను విజయవంతంగా అమలు చేసినందుకు కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారని పేర్కొన్నారు. దేశంలో నైపుణ్యాధారిత విద్యను మరింత బలోపేతం చేయడం, యువతను ప్రోత్సహించడం దిశగా ఈ భేటీ కీలకంగా నిలిచిందని కుప్పం ఇంజినీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా. ఎన్. సునీల్ రాజ్ తెలియచేశారు.

## పావని చదువుకు అండగా హబులెస్ వాసంస్థ



**గుడిపాల, మేజర్న్యూస్:** గుడిపాల మండలం బొమ్మసముద్రం గ్రామానికి చెందిన విద్యార్థిని పావని చిత్తూరులో డిగ్రీ విద్యను అభ్యసిస్తోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆమె ఉన్నత విద్యకు ఆటంకాలు ఎదురవుతున్న వేళ, మానవత్వంతో ముందుకొచ్చిన సేవాసంస్థ ఆమె చదువుకు భరోసాగా నిలిచింది. పేద విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న హాబులస్ ఫౌండేషన్ అధినేత వినోద్ కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ఫౌండేషన్ బృందం పావని విద్యకు అవసరమైన రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆర్థిక లోటు కారణంగా ఏ విద్యార్థి చదువు మధ్యలో ఆగకూడదన్నదే తమ సంకల్పమని తెలిపారు. చదువు ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని పేర్కొంటూ, భవిష్యత్తులోనూ పేద విద్యార్థులకు ఇలాంటి సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తామని వెల్లడించారు.

## విద్యార్థులకు బకెట్ల పంపిణీ చేసిన ఎం.జి రెడ్డి



రేణిగుంట మేజర్ న్యూస్: రేణిగుంట టీడీపీ నాయకులు పంచాయతీ వార్డు సభ్యులు ఎం.జి రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బీసీ హాస్టల్లో నివసిస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం బకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం.జి రెడ్డి మాట్లాడు తూ, విద్యార్థులు చదువుపై పూర్తిగా దృష్టి సారించేలా అవస రమైన మౌలిక వసతులు కల్పించడం ఎంతో ముఖ్యమని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎప్పటికప్పుడు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రి యాదవ్, బాలాజీ యాదవ్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఒకేషన్ ప్రాక్టికల్స్‌కు 683 మంది హాజరు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

ఇంటర్ ఒకేషనల్ కోర్సుల ప్రాక్టికల్స్ కు 683 మంది హాజరయ్యారని ఆర్ఐఓ జి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఒకేష నల్ కోర్సుల ప్రాక్టికల్స్ పరీ క్షలు జిల్లా వ్యాప్తంగా గురు వారం 9 కేంద్రాలలో నిర్వ హించారు. ఫస్ట్ఇయర్ ఒకేషనల్ కోర్సుల ప్రాక్టి కల్స్ పరీక్షలకు 408 మం దికి 360 మంది విద్యా ర్థులు హాజరయ్యారని, అలా గే ఇంటర్ సెంకడ్ ఇయర్ ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 348 మందికి గాను 323 హాజరయ్యారని తెలిపారు.

## మాజీ గ్రామ సర్పంచ్ దశరథన్ నుంచి నగదు లాక్కెళ్ళిన దుండగులు

**- నాలుగు లక్షల 60 వేలరూపాయలతో ఉడాయింపు**



**బిఎన్ కండ్రిగ, మేజర్ న్యూస్:** సాగు చేసిన పంట చేతికందేవరకూ రైతు వేయి కళ్ళతో ఎదురు చూస్తుంటారు. పైగా ప్రకృతి వైపరీత్యాల నుంచి పాటలను కాపాడుకోవడానికి రైతు శ్రమ చెప్పలేనిది. అయితే ఊహించని విధంగా ఈ ఆనందభాష్పాలు రైతు బ్యాంకులో నగదు డ్రా చేసిన క్షణాల్లోనే ఆవిరైపోయి ఆరైతు కళ్ళల్లో కన్నీరు ధారావాహికగా వెలువడ్డ సంఘటన గురువారం సత్యవేడు పట్టణంలోచోటుచేసుకుంది. ఇంతకీ వివరాల్లోకి వెళితే. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం కాదర్వేడు గ్రామం మాజీ సర్పంచ్ దశరథన్ నుంచి 4,60,000 రూపాయల నగదు బ్యాగును కొందరు గుర్తు తెలియని దుండగులు లాక్కొని వెళ్లారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై సాయినాథ్ చౌదరి వెంటనే స్పందించి స్టేట్ బ్యాంకు వద్దకు చేరుకుని అక్కడ సిసి కెమెరాల పుటేజిని పరిశీలించడంతో పాటు బ్యాంక్ అధికారుల నుంచి పుటేజిని సేకరించారు. అనంతరం సంఘటన జరిగిన గాంధీ విగ్రహం చేరుకుని స్థానికులను విచారించారు. బాధితుడు దశరథన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఈ సందర్భంగా ఎస్సై సాయినాథ్ చౌదరి చెప్పారు. త్వరలోనే నగదు లాక్కెళ్ళిన దుండగులను గుర్తించి అదుపులోకి తీసుకుంటామన్నారు.

## విద్యార్థులకు ట్రైనింగ్ సర్టిఫికెట్ అందజేత



**తిరుపతి ఎడ్యుకేషన్; మేజర్ న్యూస్:** ఎస్వీయూ ఆక్వాకల్చర్, ఫిషరీస్ విభాగంలో చదువుతున్న ఒకటవ మూడవ సెమిస్టర్ విద్యార్థులకు కేరళలోని కొచ్చిలో ఐదు రోజులు పాటు జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. వీరూ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ కళాశాలలో నాణ్యతా హామీ, ఆక్వాటిక్ ఫుడ్ ప్రొడక్ట్స్, ఆర్వాన్సిడ్ మైక్రోబయాలజీ, మాలిక్యులర్ సెల్ కల్చర్ టెక్నిక్స్ పై నిర్వహించిన ప్రత్యేక శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు గురువారం ఎస్వీయూ విసి ప్రొఫెసర్ తాత నర్సింగరావు ట్రైనింగ్ సర్టిఫికెట్లను అందజేశారు. ఇలాంటి శిక్షణ వేరువేరు ప్రాంతాల్లో పూర్తి చేయడం ద్వారా విద్యార్థులకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఓ వి యస్ రెడ్డి, ఆక్వా కల్చర్ విభాగ అధిపతి ఆచార్య పి నాగజ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి జోరుగా వలసలు



**కుప్పం, మేజర్న్యూస్:** మండల పరిధిలోని వైసీపీని వీడి టీడీపీలోకి జోరుగా వలసలు సాగుతున్నాయి. మండలంలోని చెక్కు నత్తం పంచాయతీలో వైసీపీ నుండి టీడీపీ లోకి కొన్ని కుటుంబాలు చేరారు. పార్టీలోకి వచ్చిన వారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కుప్పంలో రోజురోజుకూ వైసీపీని వీడి టీడీపీ లో చేరుతున్న వారిసంఖ్య పెరుగుతూనే ఉంది. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ ఇంచార్జి ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, స్థానిక పార్టీ అధ్యక్షులు బీరప్ప, క్లస్టర్ ఇంచార్జి వేడి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ హెల్పర్లకు ఫుడ్ ఫోర్టిఫికేషన్ పై శిక్షణ



**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** అంగన్వాడీ హెల్పర్ లకు ఫుడ్ ఫోర్టిఫికేషన్ పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తహసీల్దార్ వాసుదేవ కుమార్ తెలిపారు. మండలంలో గల అంగన్వాడీ హెల్పర్లకు విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ (టాటా ట్రస్ట్) ఆధ్వర్యంలో ఫుడ్ ఫోర్టిఫికేషన్ పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ జె. రామకృష్ణ మాట్లాడుతూ బలవర్ధకమైన ఫుడ్ ఫోర్టిఫికేషన్ పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. ఫోర్టఫైడ్ ఫుడ్స్ రైస్, ఆయిల్, సాల్ట్, మిల్క్, ఆహార పదార్థాలు ఎఫ్ లోగో ఉన్నవి వినియోగించాలని కోరారు. గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులలో చైతన్యం తీసుకురావాలని హెల్పర్లకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ అలీ అహ్మద్, ఐసీడీఎస్ సూపర్వైజర్ లు టి. నాగమణి, జి.భారతి, అంగన్వాడీ హెల్పర్ లు తదితరులు పాల్గొన్నారు.

## చోరీ జరిగిన రెండు ఇళ్లల్లో వేలిముద్రలు పరిశీలన




**దొరవారిసత్రం, మేజర్న్యూస్ :** మండల పరిధిలోని అయ్యప్పలెం గ్రామంలో బుధవారం మధ్యాహ్నం రెండు ఇండ్లలో జరిగిన చోరీ కేసులలో బాధితుల ఫిర్యాదుల మేరకు దొరవారి సత్రం ఎస్సై అజయ్ కుమార్ ఆధ్వర్యంలో తిరుపతి నుండి క్లూస్ టీం ను రప్పించి గురువారం రెండు ఇళ్ల వద్ద వేలిముద్రలు సేకరణ నిర్వహించారు అనంతరం కొంతమంది గ్రామస్తులను విచారించి వారి సమాచారం మేరకు టోల్ ప్లాజా వద్ద సీసీ కెమెరాలు పరిశీలించారు. వేలిముద్ర పరిశీలన అనంతరం నిందితులను త్వరలో పట్టుకొని బాధితులకు న్యాయం చేస్తామని ఎస్సై తెలిపారు. ఎస్సై తోపాటు ఏఎస్ఐ కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది పోలయ్య, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్క మహిళ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు పై అవగాహన కలిగి ఉండాలి



**పెనుమూరు, మేజర్న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలోని 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్క మహిళ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల పై అవగాహన కలిగి ఉండాలి సామాజిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారి శ్రీధర్ బాబు అన్నారు. గురువారం పెనుమూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వేలూరు సిఎంసి ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై మహిళలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్ స్క్రీన్ పరీక్షల కై వేలూరు సిఎంసి వారి ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు పీహెచ్సీలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శిబిరంలో 73 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్ష నిర్వహించిన రిపోర్టులను వారం రోజుల లోపల సంబంధిత ఏఎన్ఎం ల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని మహిళలకు రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఏఎన్ఎం లకు ఆశ వర్కర్లకు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి హర్ష వర్ధన్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ హెడ్ నర్స్ తేజ, నిర్మల దేవీ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా హయాంలో టీటీడీని భ్రష్టు పట్టించారు : ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**– టీటీడీలో అక్రమాలకు పాల్పడి నెయ్యిని కల్తీ చేశారు**
**– డబ్బు కోసం నీచానికి వడిగడతారా..? : విప్**

**కుప్పం, మేజర్న్యూస్:** ఐదేళ్ల వైకాపా పాలనలో పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భ్రష్టు పట్టించారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం స్థానిక లక్ష్మీపురం వరదరాజుల స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ పరిసరాలను పసుపు, పాలు నీళ్లతో శుభ్రం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డబ్బు కోసం పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంను వైయస్ జగన్ హయాంలో కల్తీమయం చేశారని విమర్శించారు. కల్తీ నెయ్యిని శ్రీవారి ప్రసాదమైన లడ్డులో వినియోగించి లక్షలాదిమంది



భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కొక్కటిగా వైకాపా అక్రమాలు వెలుగుచూస్తున్నాయన్నారు. ఇప్పటికైనా వైఎస్ఆర్సిపి నేతలు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. అనంతరం టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం లు మాట్లాడుతూ సీ.ఎం చంద్రబాబు నాయుడు వైకాపా హాయంలో అవినీతి మరకలు అంటించుకున్న టీటీడీని ప్రక్షాళన చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడిన వైకాపా నేతలు చివరకు కలియుగ దైవం శ్రీవారిని సైతం వదిలిపెట్టలేదంటే వారి పాపాలు ఎలా చేశారో అనే విషయం ప్రజలు అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీకేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, ఆర్టిసి వైస్ చైర్మన్ పీఎస్. మునిరత్నం, టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజు, కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కడ అడ్వైజర్ రాజకుమార్, విస్తరణ కమిటీ సభ్యులు బెండన కుప్పం వెంకటరమణ బాబు, క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కౌన్సిలర్, క్లస్టర్ ఇంచార్జి సోనుశేఖర్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, క్లస్టర్ ఇంచార్జి రోహిత్, హరి, లోకేష్, నాయకులు పాల్గొన్నారు.



## ఏపీ ఎన్జిజిఓ నూతన డైరీ ఆవిష్కరించిన కలెక్టర్

**తిరుపతి, రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఏపీఎన్జిజిఓ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎస్ సురేష్ బాబు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్, డిస్టిక్ మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కలిసి ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. తదనంతరం ఉద్యోగుల సమస్యల పైన చర్చిస్తూ గుర్తింపు కలిగిన సంఘాలకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా మార్చి 8వ తేదీన ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా లోని మహిళా ఉద్యోగులు మరియు మహిళ టీచర్లు తో నిర్వహించే ఆటల పోటీల్లో పాల్గొనే వారికి, రెండు రోజులు స్పెషల్ క్యాజువల్ లీవ్ ను మంజూరు చేయాలని కోరారు, దీనిపైన కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఉత్తర్వులు వచ్చే విధంగా చూస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యదర్శి శ్రీ రఘు జిల్లా సహాధ్యక్షులు ఎం శ్రీనివాసులు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రమణ ఉపాధ్యక్షులు హేమగిరి సంయుక్త కార్యదర్శి శ్రీరాములు చెన్నకేశవులు తిరుపతి తాలూకా అధ్యక్షులు లలిత్ కుమార్ శ్రీ కాళహస్తి తాలూకా అధ్యక్షులు చెంచురత్నం తిరుపతి సహ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మోహన్ రెడ్డి శ్రీ చరణ్ కుమార్ శ్రీమతి లావణ్య మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిబాబు, వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఒక డాక్టర్గా .. మీ భాధలు విన్నాను. మీ బి సమస్యకు 24 గం" లో పరిస్కారం చేశా : ఎమ్మెల్యే విజయశ్రీ

**సూళ్లూరుపేట, మేజర్న్యూస్:** సూళ్లూరుపేట నియోజిక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెల వల విజయ శ్రీ ' బుధవారం మార్నింగ్ విత్ లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను విన్నాను. ఆ సమస్యకు కూడ పరస్కారం చేశామని దీనికి సంబందించిన మున్సిపల్ కమిషనర్ కె. చిన్నయ్య, డి.ఇలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేను ఒక డాక్టర్ గా మీ భాధలు విన్నాను, ప్రత్యక్షంగా చూశాను. ఆ చెత్త వల్ల, మురికి వల్ల వచ్చే రోగాల గూర్చి తెలుసు. అందుకే మీకు ప్రస్తుతం ఉన్న సమస్యలను 24 గంటల్లో పరిస్కారం చూపించాను. అదే విధంగా ఒక్కొటిగా చేసుకొంటూ పోతా మని అన్నారు. ముఖ్యంగా మీరు బఫర్ జోన్ లో కొన్ని సంవత్సరాలుగా ఉంటు న్నారు. కాని మీకు ఎలాంటి పట్టాలు లేవు అందుకనే అభివృద్ధి చేయలేక పోతున్నారు. మీ సమస్యలకు పరిస్కారం చేసుకునేందుకు కృషి చేస్తామని అన్నారు. మీకు మురికి నీరు నిల్వ చేరకుండ డ్రైనేజి కాలువ నిర్మాణానికి సంబంధించి నిధులు విడుదల కు కృషి చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో కరిషనర్ చిన్నయ్య, సూళ్లూరుపేట ఏ యంసి ఛైర్మెన్ ఆకుతోట రమేష్, ఆలీ, రవి, హరి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## చెవిరెడ్డికి బెయిల్ మంజూరు

**– నియోజకవర్గంలో మిన్నంటిన సంబరాలు**



**చంద్రగిరి, మేజర్న్యూస్:** నియోజకవర్గ వై ఎ స్ ఆ ర్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్లో అవధులు లేని సంతోషం నిండు కుంది.. అన్ని ప్రాంతాల్లో సంబరాలు అంబరాన్ని తాకా యి.. ఆరు మండల కేంద్రాల్లో ఆ పార్టీ నేతలు పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి ఆనందోత్సాహాలను పంచుకు న్నారు.. న్యాయం గెలిచిందని సంబరపడ్డారు. అక్రమ మద్యం కేసులో 226 రోజులుగా రిమాండ్లో వున్న చెవిరెడ్డికి ఏపీ హైకోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసింది. ఆ విషయం తెలుసుకున్న నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వైకాపా నాయకులు, కార్యకర్తలు ఆనందంతో ఊగిపోయారు. ప్రతి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట గ్రామంలోని చెవిరెడ్డి నివాసం, గ్రామ శివార్లలో సంబరాలు హోరెత్తించారు. చెవిరెడ్డి అభిమానులు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకుని తెలుగుతల్లి విగ్రహం వద్ద పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి చెవిరెడ్డి ఫ్లెక్సీకి పాలుతో అభిషేకించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తుమ్మలగుంట గ్రామానికి చెందిన యువత భారీగా బాణా సంచా పేల్చగా మహిళలు ఆలయాల్లో పూజలు చేశారు. అక్రమ నిర్భందం నుంచి చెవిరెడ్డి బయటకు రావడాన్ని స్వాగతించిన గ్రామస్తులు ఇకపై ఆయనకు అంతా మంచే జరగాలని కోరుకున్నారు.

## లడ్డూలను కల్తీ చేసి తిరిగి శ్రీరంగ నీతులు

**– టీడీపీ నాయకుల మండిపాటు**



గూడూరు, మేజర్న్యూస్: తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వేసి 251 కోట్లు దోచుకున్న గత ప్రభుత్వం తీరుకు నిరసనగా తెలుగుదేవం పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. గురువారం సాయంత్రం పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణం నందు గుడి మెట్లను, ఆలయ ప్రాంగణం ను శుద్ధి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాటాడుతూ పాలు లేకుండా నెయ్యి తయారీ చేయడంపై మేము ప్రతి పక్షంలో ఉన్నప్పుడే కల్తీ వ్యవహారంపై అనుమానం వ్యక్తం చేశామన్నారు. నాడు మేము అనుమానించిన విధంగానే నేడు సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తు నిగ్గు తేల్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్కుమార్, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, సోమిశెట్టి చెంచురామయ్య, ఎస్ఎల్ఎన్ బాబు, అబ్దుల్ రహీమ్, వేముల సునీల్, వెంకటేశ్వర్లురాజు, శివకుమార్, వాటంబేటి శివకుమార్, కొడిపర్తి కల్పనపెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**NOTICE**

Theja S/o. Ramachandra Naidu D.No. 1-182, Bandarlapalli panchayathi, 90 Bandarlapalli Grama lekka dhakala Rama kuppam Mandal, Chittoor Dist, AP-517 425. Here with declare that I have lose my original documents bearing No.12315/2025 at my house shifting if anyone found please contact at above address today onwards used to certificate copy of documents 12315/2025 for my property transactions of any one found and used that above original documents become illegal and void transaction and my self taking loan from veritas finance V Kota branch by pledging my certified copy sale documents No.12315/2025.



# సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వ్యవసాయ శాఖ గురువారం వాకాడు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం చేపట్టామని మండల వ్యవసాయశాఖ అధికారిణి దీప తెలిపారు. నెల్లిపూడి రైతుసేవకేంద్రంలో మండల వ్యవసాయ అధికారి దీప మాట్లాడుతూ 482 గ్రాముల నూకలకు గాను 8 గ్రాముల బ్రోమోడయోలిన్ మందు, 10 గ్రాముల నూనె కలిపి వాటిని చిన్న పొట్లాల రూపంలో పొలంలోని కలుగల వద్ద పెట్టాలని తెలియజేశారు. అన్ని రైతు సేవకేంద్రాలలో ఎలుకల మందు అందుబాటులో ఉందని అవసరమైన రైతులు తీసుకోవాలన్నారు.



# కల్తీ నెయ్యితో చేసిన 20కోట్ల లడ్డు ప్రసాదాలను భక్తులకు పంపిణీ

**వైసిపి హయాంలో రూ. 251 కోట్ల అవినీతి**

**టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి**




**తిరుపతి, మేజర్‌న్యూస్:** గత వైసిపి ప్రభుత్వ హయాములో కల్తీ నెయ్యితో 20కోట్ల లడ్డు ప్రసాదాలను తయారుచేసి భక్తులకు పంపిణీ చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారని తెలుగుదేశంపార్టీ తిరుపతి జిల్లా ప్రధానకార్యదర్శి డాలర్స్‌దివాకర్ రెడ్డి ఆరోపించారు. గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తిరుపతిలో మహా పాపం నిజం... అది నెయ్యి కాదు పామాయిల్ కెమికల్ కలిపిన ద్రవం' అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమం పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి అక్కడి నుంచి ర్యాలీగా గాంధీ రోడ్డు మీదుగా నాలుగు కాళ్ల మండపం వరకు చేరుకుంది. నాలుగు కాళ్ల మండపం వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం మీడియాతో జిల్లా ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్‌లు మాట్లాడుతూ తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం భారీ కుంభకోణంపై సిట్ నిర్ధారణ చేసిందన్నారు. నెయ్యి సరఫరా చేసిన కంపెనీల ఎంపికలు నిబంధనలు అప్పటి వైసీపీ ప్రభుత్వంలోని పెద్దలు ఉల్లంఘించి తక్కువ ధరకే నెయ్యి సరఫరా చేసే క్రమంలో నాణ్యతను పూర్తిగా విస్మరించారన్నారు.



శ్రీవారిప్రసాదం తయా రీలో వాడే వస్తువుల విషయంలో ఆగమ శాస్త్రం చెప్పిన నియమాలను పాటించకపోవడం వల్లే ఇలాంటి అపచారాలు జరుగుతున్నాయన్నారు. కొత్త వైసిపి ప్రభుత్వం హయాంలో సుమారు 68.17 లక్షల కిలోల కల్తీనెయ్యిని తిరుమల శ్రీవారి లడ్డు తయారీకి ఉపయోగించినట్లు సిట్ విచారణలో తేలిందన్నారు. ఆ కల్తీ నెయ్యితో దాదాపు 20 కోట్ల శ్రీవారి లడ్డు ప్రసాదాలను తయారుచేసి భక్తులకు పంపిణీ చేసినట్లు అధికారులు గుర్తించారని ఆ కల్తీ నెయ్యి సరఫరా ద్వారా గత వైసిపి ప్రభుత్వంలోని పెద్దలకు సుమారు 250 కోట్ల రూపాయల మేర అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. భక్తుల మనోభావాలు దెబ్బతీశారని దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సూరా సుధాకర్ రెడ్డి, దంపురి భాస్కర్ యాదవ్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, శ్రీ తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ నైనారు మహేష్ యాదవ్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజినీకాంత్ నాయుడు, జిల్లా కార్యదర్శి జె డబ్ల్యూ విజయ్ కుమార్, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు యశ్వంత్ రెడ్డి, కార్పొరేటర్ అన్నా అనిత, సుబ్బు యాదవ్, ఆముదాల తులసీరామ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జడ్పీ సీఈఓ ఎంపీడీఓ కార్యాలయం పరిశీలన

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పరిషత్ సీఈఓ యల్ శ్రీధర్ రెడ్డి చిట్టమూరు ఎంపీడీవో కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి విచ్చేసిన జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డిని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, మండలపరిషత్ కార్యాలయం సిబ్బంది శాలువాతో సన్మానించి, సత్కరించారు.



# వైభవంగా గురుదక్షిణమూర్తి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గల శ్రీ గురు దక్షిణామూర్తి స్వామి వారికి ప్రత్యేకపూజలు, అభిషేకం, హారతులు, ధూపదీప నైవేద్యంలను ఆలయ ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# కల్తీ నెయ్యి, పరకామణి, స్వామి వారి బంగారు ఆభరణాల పైనా సమగ్ర విచారణ జరగాలి

**కల్తీ నెయ్యిపై వైకాపా నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**వైకాపా పాలకులు దైవం ముందు ప్రమాణం చేయగలరా**

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, తెదేపా నాయకుల డిమాండ్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తిరుమలలో కల్తీనెయ్యితో ప్రసాదాల తయారీ వ్యవహారంలో గత వైకాపా పాలకులు కోట్లా మంది ప్రజలు, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని, పాలే లేకుండా నెయ్యి తయారు చేశారని దర్యాప్తు సంస్థ తేల్చిన నేపథ్యంలో.. గత వైకాపా పాలకులు ప్రజలకు క్షమాపణ చెప్పి.. దైవం ముందు సత్య ప్రమాణం చేయగలరా అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ సవాల్ చేశారు. గురువారం చిత్తూరు మురకంబట్టులోని శ్రీ సుందర వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయాన్ని శుద్ధి చేశారు. జిల్లా తెదేపా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, మేయర్ ఎస్.అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, ఇతర తెదేపా నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ పాలనలో ప్రసాదాల నాణ్యతపై తెలుగుదేశంపార్టీ అప్పుడే అనుమానాలు వ్యక్తం చేసిందన్నారు. ప్రస్తుతం సిట్ దర్యాప్తులో పాలు లేకుండా నెయ్యిని తయారు చేసి లడ్డు, ప్రసాదాలకు వినియోగించారని స్పష్టమైన నేపథ్యంలో వైకాపా నాటి పాలకులు, టీటీడీ అధికారులు, బోర్డు సభ్యులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంద న్నారు. ఇదే సమయంలో ప్రజల తరఫున ఒక ప్రశ్న అడుగుతున్నామని.. గత వైకాపా పాలనలో తితిదే జరిగిన కార్యక్రమాలపైన సమగ్ర దర్యాప్తు చేయాలన్నారు. పరకామణి వ్యవహారంలో నగదు కాజేశారని, దళిత గోవిందం కార్యక్రమంలో శ్రీవారి ఆభరణాలను దేశంలోని వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లారని.. అవన్నీ క్షేమంగా తిరిగి వచ్చాయా అవన్నీ స్వచ్ఛంగా ఉన్నాయా లేవా అని విచారణ చేయాలన్నారు. శబరిమలలోనూ ఆభరణాలు తీసుకెళ్లి డూప్లికేట్ నగలు తెచ్చారని ఆరోపణలు వచ్చాయని.. కోర్టు ఆదేశాలతో అక్కడ విచారణ జరుగుతున్న నేపథ్యంలో.. బయట ప్రాంతాలకు తీసుకెళ్లిన స్వామివారి ఆభరణాలను తనిఖీ చేయాలన్నారు. తితిదే సంబంధించిన ఆస్తులు, బంగారు ఆభరణాలపైన అన్ని పార్టీలతో కూడిన పరిశీలన కమిటీని నియమించి నిజాలు వెల్లడించాలన్నారు. గత ప్రభుత్వంలో ప్రసాదాలు ఎలా ఉన్నాయో, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఎలా ఉందో భక్తులు స్పష్టమైన తేడా గుర్తిస్తున్నారని, ఇదే విషయాన్ని భక్తులు చెబుతున్నారని చెప్పారు. దేవునితో ఆటలాడేవారు ఏమయ్యారో చరిత్ర చెబుతోందని ఇప్పటికైనా వైకాపా పాలకులు బుద్ధి తెచ్చుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, నాయకులు నళిని, లీలావతి, సబిత కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్, డివిజన్, బూత్ ఇన్చార్జులు, మహిళలు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం

**బి.ఎన్ కండ్రిగ మండల మీట్‌లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపు**

**బిఎన్ కండ్రిగ, మేజర్‌న్యూస్:** బుచ్చినాయుడు కండ్రిగ ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా



విచ్చేసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ మండల సమగ్ర అభివృద్ధికి అన్నీ విధాలుగా సహకరిస్తానని, మండలంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టించాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. అనంతరం సభ్యులు తమ గ్రామాలకు సంబంధించిన సమస్యలను సభ దృష్టికి తెచ్చి పరిష్కారం కోరారు. అధికారులు శాఖల వారీగా తమ ప్రగతి నివేదికలను సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, అన్నీ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. బుచ్చి నాయుడు కండ్రిగ లోని ఏకలవ్య గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులను, విద్యార్థులకు అందించే భోజన సరకులు గదిని, వంట గదిని, స్టాక్ రిజిస్టర్ ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కుప్పంలో ముఖ్యమంత్రి మూడు రోజుల పర్యటన

**పర్యటనను నాయకులు, కార్యకర్తలు**
**అందరూ విజయవంతం చేయండి**
**పిఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు**

**కుప్పం, మేజర్‌న్యూస్:** నేటి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలో 3 రోజుల పాటు పర్యటించనున్నట్టు పీకేఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్‌బాబు తెలిపారు. కుప్పంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్యమంత్రి పర్యటన వివరాలను వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి రోజు గుడుపల్లి మండలంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారన్నారు. అనంతరం అక్కడ నూతనంగా నిర్మించిన కార్యాలయాన్ని ప్రారంభించి, కుప్పం పట్టణంలోని చెరువులో జలహారతి ఇస్తారన్నారు. అలాగే కంగుందిలో ఏర్పాటు చేసిన బౌల్డరింగ్ జిమ్‌ను ముఖ్యమంత్రి సందర్శిస్తారన్నారు. 2వ రోజు గుడుపల్లి మండలం బెగ్గిలపల్లిలో లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. అలాగే మొరసనపల్లి వద్ద నిర్వహించే ఈ–సైకిళ్ల ర్యాలీలో పాల్గొని, అనంతరం ఈ–సైకిళ్లను పంపిణీ చేయనున్నట్టు వెల్లడించారు. కుప్పం ప్రాంతంలో నూతనంగా పరిశ్రమలు స్థాపించేందుకు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్న పరిశ్రమల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమవుతారన్నారు. మూడవ రోజు పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలతో సమావేశమై దిశానిర్దేశం చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో నాయకులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## అక్రిడేషన్ కమిటీ మొదటి సమావేశం నిర్వహించిన కలెక్టర్




(మొదటిపేజీ తరువాయి)

(డి.ఎం.ఎ.సి) తొలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిం. రాష్ట్ర ప్రభుత్వం 2 సంవత్సరాల కాలపరిమితితో జిల్లాలోని జర్నలిస్ట్‌లకు అక్రిడేషన్ల మంజూరు నిమిత్తం ప్రభుత్వ ఉత్తర్వులు. 84 జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఐఅండ్‌పిఆర్) డిపార్ట్‌మెంట్ తే.19.08.2025 జారీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను అనుసరించి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ద్వారా నిబంధనలు మేరకు అర్హతలు కలిగిన పాత్రికేయులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలని నిర్ణయించినట్టు కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం సమర్పించిన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ మేరకు జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు, పీరియాడికల్, ఫ్రీలాన్సర్స్ పాత్రికేయులకు అన్ని నిబంధనలు పూర్తిచేసిన వారికి అక్రిడేషన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అలాగే కమిటీలో నిర్ణయం తీసుకున్న మీడియా సంస్థలకు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసి అక్రిడేషన్లు మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం అక్రిడేషన్ మంజూరు కాని వారికి జీవోలోని నిబంధనల మేరకు సంబంధిత డాక్యుమెంట్స్ అన్ని ఆన్లైన్ ద్వారా సమర్పించిన పిదప తదుపరి కమిటీ సమావేశంలో పరిశీలించి అక్రిడిటేషన్లు మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ డిఐపిఆర్ఓ పి.గురుస్వామి శెట్టి, అక్రిడేషన్ కమిటీ సభ్యులు ఎం.ప్రసాద్, ఎం.వాణి, పరంధామ రెడ్డి, జయపాల్, ఎన్.ముని కృష్ణయ్య, బత్తెయ్య, శివ ప్రసాద్, నారాయణప్ప, కిరణ్ కుమార్, డివి ప్రకాష్, మునిరాజు, లావణ్య కుమార్, డి ఎం హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, లేబర్ డిపార్ట్మెంట్ ఎ.సి. చిన్న లాలప్ప, హౌసింగ్ డి.హెచ్.హెచ్, శ్రీనివాస రావు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి డి.ఎం సురేంద్ర కుమార్, సమాచార శాఖ సహాయ సంచాలకులు రమేష్ బాబు, డివిజినల్ పి.ఆర్.ఓ. ఈశ్వరమ్మ, ఎ.పి.ఆర్.ఓ గోపి పాల్గొన్నారు.

## ఉగాది నాటికీ గృహ నిర్మాణాలు పూర్తి కావాలి

**ఎంపీడీఓలు/మునిసిపల్ కమిషనర్‌లు అందరు గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పిఎంఎవై గృహనిర్మాణ పనులను వేగవంతం చేయాలి**
**లక్ష్యాలను అందిపుచ్చుకొని స్టేజి వారిగా గృహ నిర్మాణ పనులు పూర్తి కావాలి**
**జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పీఎం ఏవై 2.0 గృహ నిర్మాణ పథకం కింద జిల్లాలో 1608 గృహములు మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన ఇళ్లగ్రౌండింగ్ పనులను వేగవంతం చేయాలని, నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ప్రధాన్‌మంత్రి ఆవాస్‌యోజన పిఎంఎవై–యు 2.0 పీఎంఏవై 1.0 ఉగాది లక్ష్యాలపై హౌసింగ్ పి.డి శ్రీనివాసరావు, ఏఈలు, డిఈఈలు, ఈఈలతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఆప్షన్ గృహనిర్మాణాలపై సమీక్షిస్తూ స్టేజి డీవియేషన్ మరియు స్టేజి రెక్టిఫైకేషన్ గల గృహాలకు సంబంధించిన గుత్తేదారులను గుర్తించి వాటి నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు త్వరగా అందించాలని అధికారులను ఆదేశించారు లేనిచో వారిపై క్రిమినల్ కేసులు పెట్టవలసినదిగా ప్రాజెక్ట్ డైరెక్టర్‌ని ఆదేశించారు ,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పిఎంఏవై 2.0 గృహ నిర్మాణ పథకం కింద జిల్లాలో 1608 మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన ఇళ్ల గ్రౌండింగ్ పనులను వేగవంతం చేయాలని మరియు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని తెలిపారు. స్టేజ్ వారిగా కన్వర్జేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. ఇంకా పూర్తి చేయని ఇళ్లు అన్ని నిర్మాణాలోకి తీసుకొని రావాలని తెలిపారు.. అన్ని స్టేజ్ వారిగా ఇళ్ల నిర్మాణాలు పనులు చేపట్టేలా చూడాలని అన్నారు. రూఫ్, బేస్మెంట్ స్థాయిలో ఉన్న వాటిని పూర్తిస్థాయిలో లోకి తీసుకురావాలని అన్నారు. అలాగే క్రింద పిఎంఎవై 1.0 గృహ నిర్మాణ పథకం కింద 18943 గృహాలను ఉగాది నాటికీ పూర్తి చేసి పేదలకు అందించాలని ఆదేశించారు. మండలాలు నియోజకవర్గ వారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని ఉగాది నాటికీ పూర్తి చేయాలని ఏఈలను, డిఈఈలను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్‌లు గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఉగాది కల్లా పిఎంఎవై నిర్మాణ పనులను లక్ష్యానికి అనుగుణంగా వేగవంతం చేయాలని, చాలా ప్రాముఖ్యతగా తీసుకోవాలని తెలిపారు. మండలాల వారీగా లక్ష్యాలను అందిపుచ్చుకొని మండల హౌసింగ్ అధికారులు పనిచేయాలన్నారు. బేస్మెంట్ లెవెల్, రూఫ్ లెవెల్, రూఫ్ కాస్ట్ లెవెల్ అన్ని స్టేజిల వారీగా ఇండ్ల నిర్మాణ పనులను గుర్తించి పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.

## వైద్య సేవలు మరింత మెరుగ్గా అందించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రజలు వైద్యులను దేవుడితో సమానంగా చూస్తున్నారని, అలాంటి వైద్యులు మరింత మెరుగ్గా వైద్య సేవలను అందించాలని చదలవాడ విద్యాసంస్థల ఛైర్మన్, టీటీడీ మాజీ బోర్డు సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చదలవాడ క్రిష్ణమూర్తి పిలుపునిచ్చారు. రేణిగుంట రోడ్డులోని క్రిష్ణతేజ ఫార్మశీ కళాశాలలో మూడు రోజుల పాటు ఫార్మ థెరా–2కే26 పేరుతో రీసెంట్ ఫ్రన్టైర్స్ ఇన్ ఫార్మా అండ్ క్లీనికల్ ఇన్నోవేషన్స్ అనే అంశంపై జరిగే జాతీయ సదస్సు గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పోటీతత్వాని అలవరచుకుని ఉన్నత శిఖరాలను అదురోహించి చదువుకున్న విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు, దేశానికి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణతేజ చారిటీ ట్రస్టీలు కవిత, సాహితీ, రిటైర్డ్ ఎస్ఈ రంగనాథం, క్రిష్ణతేజ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయశంకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ రెడ్డి, డైరెక్టర్ భాస్కర్‌పటేల్, డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## భక్తుల మనోభావాలపై జగన్ రెడ్డి, వైసీపీ నేతలకు ఏమాత్రం గౌరవం లేదు

**కల్తీ నెయ్యితో రూ.234 కోట్లు జగన్ అండ్ కో దోచేశారు**
**ఇప్పటికైనా తప్పు ఒకప్పుకుని స్వామివారి భక్తులకు జగన్ అండ్ కో క్షమాపణలు చెప్పాలి**
**టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్.రాజు**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్షదైవం.. ఆపద మొక్కులవాడు.. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడిగా ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులతో పూజించబడుతున్న శ్రీ వెంకటేశ్వరస్వామివారిపై జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకు భక్తి, భయం ఏమాత్రం లేవని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో టీటీడీలో శ్రీవారి లడ్డూ ప్రసాదం చేయడానికి వాడిన నెయ్యి పూర్తిగా కల్తీ నెయ్యి అని.. అసలు అది నెయ్యే కాదని.. పామాయిల్, ఇతర రసాయనాలు కలిపి చేసిన ఒక సింథటిక్ ఘీ అని సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ తన నివేదికలో స్పష్టం చేసింది. ఈ విషయం తెలుసుకున్న జగన్ రెడ్డి, వైసీపీ నేతలు రోజా, పేర్ని నాని, భూమన కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వైసీపీ పేటిఎం బ్యాచ్ మొత్తం తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ప్రజలకుఅబద్దాలు చెప్పి, ప్రక్కదారి పట్టించాలని ప్రయత్నం చేస్తున్నారు. సాక్షి మీడియాలో వాస్తవాలకు దూరంగా.. ప్రజలను అబద్దాలతో నమ్మించేలా తప్పుడు కథనాలు, వార్తలు ప్రచురించడమే కాక... అబద్దాలతో ప్రజల కళ్లు కప్పాలనే ఉద్దేశంతో డిబేట్లు, ప్రెస్ మీట్లు నిర్వహిస్తున్నారు. కానీ సిట్ తన నివేదికలో జగన్ రెడ్డి అండ్‌కో శ్రీవారిలడ్డూ ప్రసాదంలో మహాపాపం చేశారని తేల్చేసిందన్నారు. కేవలం తమ జేబులు నింపుకునేందుకు జగన్ రెడ్డి తన అనుచరగణం వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి శ్రీవారి దేవస్థానాన్ని ఒక ఆదాయ వనరుగా మార్చుకున్నారు. 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యితో 20కోట్ల లడ్డూలు తయారు చేసి మహాపచారానికి ఒడిగట్టారని సిట్ తన నివేదికలో పేర్కొంది. ఈ మహాపచారం బట్టబయలు కావడంతో జగన్ రెడ్డి అండ్ కో వాస్తవానికి వ్యతిరేకంగా ఎదురుదాడి చేస్తోంది. వీళ్లను ఆ శ్రీవారు ఏమాత్రం క్షమించడు. ఇప్పటికే కఠినంగా శిక్షించిన శ్రీవారు భవిష్యత్తులో వీళ్లకు రాజకీయంగా పుట్టగతులు లేకుండా చేస్తారు. తప్పు చేసి దొరికి పోయిన వారు క్షమాపణలు చెప్పాల్సింది పోయి అబద్దాలు ప్రచారం చేయడానికి ఆ శ్రీవారే ఆశ్చర్యపడేలా నటించడం పరమ దుర్మార్గం. తమ జేబులు నింపుకునేందుకు తమ 5ఏళ్ల పాలనలో మద్యాన్ని కూడా కల్తీ చేసి 30వేల మంది మహిళల తాళిబొట్లు తెంచిన దుర్మార్గులు జగన్ రెడ్డి, వైసీపీ నేతలు. సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇచ్చినవిధంగా తప్పులను జగన్‌అండ్ కో కప్పిపుచ్చుకోవాలని చూస్తున్నారు. జగన్ రెడ్డి వైసీపీ నేతలు ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకుని హిందూ సమాజానికి, శ్రీవారి భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను అని ఎం.ఎస్.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి నగర అధ్యక్షులు చిన్నబాబు, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ పాల్గొన్నారు.






## అపాచీ పరిశ్రమలో రోడ్డు భద్రత వారోత్సవాలు

**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మాంబట్టు సెజ్ లో వున్న అపాచీ కంపెనీలో గురువారం సూళ్లూరుపేట సీఐ ఎం మురళీకృష్ణ, సూళ్లూరుపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,తడ ఎస్సై కే కొండప్ప నాయుడు మరియు ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సెషన్‌లో డ్రైవ్ సీఐ 300 మందికి పైగా డ్రైవర్లను ఉద్దేశించిప్రసంగించారు.ముఖ్యంగా తప్పనిసరి హెల్మెట్ వాడకం, బస్సులు అతివేగం మరియు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడాన్ని నియంత్రించడం మరియు మద్యం తాగి వాహనం నడపడాన్ని ఖచ్చితంగా నివారించడం వంటి ముఖ్యమైన రహదారి భద్రతా చర్యల గురించి వారికి హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. బస్సుల్లో ప్రయాణించేటప్పుడు మహిళా సిబ్బంది పట్ల సరైన ప్రవర్తన మరియు గౌరవప్రదమైన ప్రవర్తనను కొనసాగించాలని డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అపాచీ సిబ్బంది, పిఆర్వోలు, డ్రైవర్ లు, అపాచీ కార్మికులు పాల్గొన్నారు.

## క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన ఎన్‌బికెఆర్ విద్యార్థులు



**కోట, మేజర్‌న్యూస్:** నంద్యాలలో ఆర్జీఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వేదికగా జనవరి 10 నుంచి 12 వరకు నిర్వహించిన 13వ జెఎన్టీయూఏ ఇంటర్ - కాలేజియేట్ టోర్నమెంట్ -- 2025--26లో నెల్లూరు జిల్లా కోట మండలం విద్యానగర్ ఎన్బీకేఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో ట్రోఫీలు సాధించారని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డా. వి. మల్లికార్జున రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి. విజయ కుమార్ రెడ్డి జెఎన్టీయూఏ ఐసీటీ--2025లో ఘన విజయాలు సాధించిన ఎన్బీకేఆర్ఐఎస్టీ క్రీడాకారులను విజయోత్సవసభ నందు హృదయపూర్వకంగా అభినందించారు. క్రీడాకారుల కఠిన సాధన, క్రమశిక్షణ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అందించిన నిరంతర శిక్షణ వల్లే ఈ విజయాలుసాధ్యమయ్యా యని పేర్కొన్నారు.అలాగే కళాశాల ప్రిన్సిపల్, డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపక, బోధనేతర సిబ్బంది విజేతలకు అభినందనలు తెలిపారు.

## ర్యాలీకి కదలి రావాలని కూటమి శ్రేణులకు పిలుపు

**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** శుక్రవారం ఉదయం 9 గంటలకు పలమనేరులో గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో జరిగిన టీటీడీ కల్తీ నెయ్యి సమస్యపై పలమనేరు టవర్ క్లాక్ వద్ద నుండి వెంకటేశ్వర స్వామి గుడి వరకు ర్యాలీ కార్యక్రమం జరుగుతుందని ఈ ర్యాలీ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమరనాథరెడ్డి ముఖ్య అతిధిగా హాజరు కానున్నారు, కావున మండలం లో ఉన్నటువంటి తెలుగుదేశం,జనసేన,బి.జే.పి పార్టీల నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరై ర్యాలీని విజయవంతం చేయాలనీ టీడీపీ మండల అధ్యక్షులు బి యం కిషోర్ గౌడు, ప్రధాన కార్యదర్శి బి యం సుబ్రహ్మణ్యం శెట్టి పిలుపునిచ్చారు.



## కురభ దేవరకు హాజరైన వైసీపీ నాయకులు



**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** కర్ణాటక రాష్ట్రం ములభాగల్ పట్టణమందు వెలసిన శ్రీ అంచుకలరాయస్వామి దేవస్థానం నందు నిర్వహించిన కురభదేవర కార్యక్రమమునకు మండలానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు ఎం. క్రిష్ణమూర్తి, ఎంపీపీ ఎం. రెడ్డెప్ప ముఖ్య అతిధులుగా హాజరై, పూజలో పాల్గొన్నారు వీరికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది కె. కృష్ణమూర్తి, కురభకుల పెద్దలు ఆహ్వానించి, సాలువాలతో సత్కరించారు

## ప్రజాదర్బార్‌లో ఇచ్చిన ప్రతి అర్జీ పరిష్కారం

– ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజక వర్గంలో పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల కష్టాలను ఆలకించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశాను. మన కూటమి ప్రభుత్వంలో సామాన్య ప్రజలు సమస్యలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా భరోసా ఇస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## పాలు లేని నెయ్యి, భక్తి లేని వైయస్సార్ పార్టీ పాలన.. వైఎస్ జగన్ సమాధానం చెప్పాలి

–ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత వైసీపీ పాలనలో తిరుమల పవిత్రతను ఏవిధంగా మంటగలిపారో నేడు సిట్ దర్యాప్తు, ఛార్జ్ షీట్ ద్వారా స్పష్టమైందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. కనీసం చుక్క పాలు లేకుండా, కేవలం రసాయనాలతో తయారు చేసిన కల్తీ నెయ్యితో కోట్లాది లడ్డూలను తయారు చేసి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని ఆయన మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో మొత్తం 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20.01 కోట్ల శ్రీవారి లడ్డూలు తయారు చేసి భక్తులకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. తమకు కావాల్సిన కంపెనీలకు టెండర్లు కట్టబెట్టేందుకు నిబంధనలను యథేచ్ఛగా మార్చేసి, సుమారు రూ.235 కోట్ల స్వామివారి నిధులను దుర్వినియోగం చేశారని సుధీర్ రెడ్డి ధ్వజమెత్తారు. చిన్న అప్పన్న' వంటి వ్యక్తుల ద్వారా ఐదేళ్లలో రూ.4.69 కోట్లు వసూలు చేసి ఎవరి ఖాతాలకు మళ్లించారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పు చేయకపోతే వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టులకు ఎందుకు పరిగెడుతున్నారని, కల్తీ నెయ్యి గురించి ఎవరు మాట్లాడకూడదని కోర్టు నుంచి ఆదేశాలు ఎందుకు తెచ్చుకున్నారని ప్రశ్నించారు. హిందూ ధర్మంపై, దేవాలయాలపై జరిగిన ఈ దాడులకు, అపచారాలకు కాలమే సమాధానం చెబుతుందని, ఇప్పటికైనా కల్తీగాళ్లు తప్పు తెలుసుకుని స్వామివారిని క్షమాపణ అడగాలని, లేకపోతే ఆ పాపానికి నిష్కృతి లేదని హెచ్చరించారు. మన కూటమి ప్రభుత్వం తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జీవి విజయ్ కుమార్, రాబిళ్ళ మునిరాజా నాయుడు, అక్షింతల కృష్ణ యాదవ్, పి నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఈ సైకిల్ రిజిస్ట్రేషన్ కోసం తరలి వెళ్లిన లబ్ధిదారులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సైకిల్ రిజిస్ట్రేషన్ కోసం కుప్పం కు లబ్ధిదారులు తరలి వెళ్లారు. వెదురుకుప్పం మండలం నుండి 88 మంది లబ్ధిదారులు రెండు బస్సుల్లో తరలి వెళ్లడంతో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపిఎం పరశురామిరెడ్డి, వెలుగు సీసీలు, సంఘమిత్రాలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉన్న గోకుల కృష్ణ ఇంజినీరింగ్ కాలేజ్‌లో గురువారం ఆర్టీవో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నాయుడుపేట డిఎస్పీ చెంచు బాబు , ఆర్టిసి డిపో మేనేజర్, కళ, సూళ్లూరుపేట తహసిల్దార్ పెల్లూరు గోపినాథ్ రెడ్డి , సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీ క్రిష్ణ, పాల్గొన్నారు . ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ వాళ్ల విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని డ్రైవర్ ని నమ్ముకుని వాళ్ల వెనుక 50 మంది ప్రయాణికులు ఉంటారని, ప్రతి ఒక్క డ్రైవర్ కి కుటుంబం బాధ్యత ఉంటాయని తెలిపారు. టూ వీలర్స్ కచ్చితంగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. అనంతరం డిపో మేనేజర్ కల మాట్లాడుతూ డ్రైవింగ్ పై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఎమర్జెన్సీ విషయాలలో సమయస్ఫూర్తి కలిగి ఉండాలని ప్రతి ఒక్క డ్రైవర్ పై ఆధారపడి ఒక కుటుంబం ఉంటుందని బాధ్యతగా డ్రైవింగ్ చేస్తూ గమ్యస్థానాలకు వెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న డ్రైవర్లకు డిఎస్పి చెంచు బాబు చేతుల మీదుగా ట్రైనింగ్ కోర్స్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ప్రిన్సిపల్ సురేష్, ఎస్సై బ్రహ్మనాయుడు డ్రైవర్లు, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోటి పుస్తకాలు, పెన్నలు, బట్టలు పంపిణీ

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మంగళం పాడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలో చదువుతున్న 300 మంది విధ్యార్థిని విధ్యార్ప్రలకు గురువారం నోటు పుస్తకాలు, పెన్నలు, గిరిజన విద్యార్థులకు బట్టలు, మంగళం పాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయుకుడు ' దామా నెల్లూరు సొసైటి బ్యాంక్ డైరెక్టర్ ఇల్లి ,ధన పాల్, పంపిణీ చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ నా మనమడు ఆకాష్ అమెరికాలో ఉన్నందున నేను ఏదో ఒక మంచి కార్యక్రమం చేయాలన్న ఉద్దేశ్యంలో, పుట్టిన రోజు పండుగ సందర్భంగా ఈ కార్య క్రమం చేపట్టడం జరిగిందని అన్నారు, ఈ కార్య క్రమంలో స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తది తరులు పాల్గోన్నారు.



## ఎంపీ కేశినేని చిన్నికి ఘన స్వాగతం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విజయవాడ ఎంపీ, రాష్ట్ర క్రికెట్ సంఘం అధ్యక్షులు కేశినేని చిన్నికి ఘన స్వాగతం లభించింది. శ్రీవారి దర్శనార్థం గురువారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు పలువురు ఘన స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఇందులో కార్పొరేటర్లు నరసింహ, నరేంద్ర, నేతలు ఆముదా తులసిరామ్, తిరుత్తని వేణుగోపాల్, దూది శివకుమార్, పాఠకం వెంకటేష్, రాష్ట్ర క్రికెట్ సంఘం జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్ ఉన్నారు.

## విద్యార్థులకు పిఎంఎస్‌హెచ్‌ఆర్‌ఐ గుర్తింపు కార్డులు పంపిణీ



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని అక్కంపేట గ్రామం వద్ద ఉన్న ఏపీ మోడల్ పాఠశాలను ప్రభుత్వం ప్రధాన మంత్రి పాఠశాల, రైసింగ్ ఇండియా జాబితాలో ఎంపికై యున్నదని. ఈ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు ప్రభుత్వం వారు స్వయంగా గుర్తింపు కార్డులను ముద్రించి ఇచ్చారని. ఆ గుర్తింపు కార్డులను గురువారం మండల విద్యాశాఖాధికారులు కె జె వేములు, మల్లికార్జున రావు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు చక్కగా చదువుకొని పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలని మండల విద్యాశాఖ అధికారి కె జె వేములు కోరారు.

## విద్యార్థి మృతి బాధాకరం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** తిరుపతిలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి తులసి రెడ్డి మృతి బాధాకరమని మండల పార్టీ అధ్యక్షుడు మోహన్‌మురళి అన్నారు. మండలంలోని పాత గుంటకు చెందిన తులసిరెడ్డి మృతి చెందడంతో మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి పాత గుంటకు చేరుకుని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో పార్ల మెంటు కార్యనిర్వహ కార్యదర్శి చెంగల్రాయిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి, టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ వరప్రసాద్, సింగిల్ విండో డైరెక్టర్ మనోహర్ నాయుడు, టిడిపి నాయకులు భాస్కర్‌రెడ్డి, చంద్రబాబురెడ్డి, ముని కృష్ణారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జనసేన నేత యతీశ్వర్‌రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## నేటి యువత నాగార్జునను ఆదర్శంగా తీసుకోవాలి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగాలు అందని ద్రాక్ష పండ్లు లాంటివని అపోహలో ఉన్న నేటి యువత బంగారు పాళ్యం మండలం, కర్లాలయిపల్లె కు చెందిన కే. గోవిందయ్య, వసంత దంపతుల కుమారుడు కే. నాగార్జున ను ఆదర్శంగా తీసుకోవాలని స్వగ్రామం గ్రామస్తులు అంటున్నారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే గొప్పగా ఊహించుకుంటున్న నేటి రోజులలో నాగార్జున సి ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్‌గా. 8సం సేవలందిస్తూనే రాష్ట్రంలో నిర్వహించిన వివిధ పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరిచి రెండు కీలకమైన ఉద్యోగాలు సాధించారు. కడప జిల్లా డైనీ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తు ప్రభుత్వ ఉద్యోగం ఉన్నప్పటికీ అనుకున్న లక్ష్యాన్ని సాధించడం కోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ -2 పరీక్షా ఫలితాలలో సబ్ రిజిస్ట్రార్ గా ఎన్నికై సత్తా చాటారు.

## విద్యార్థులకు విద్యాసామగ్రి ప్రదానం

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** రొంపిచెర్ల-1 అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు విద్యాసామగ్రిని దాతలు నరసింహులు శెట్టి, ప్రకాష్ శెట్టి, మల్లికార్జున శెట్టి అందజేశారు. రొంపిచర్ల-1 అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటున్న 30 మంది విద్యార్థులకు రొంపిచెర్ల గ్రామపంచాయతీ బజారు వీధికి చెందిన దాతలు తండ్రి అంజనేయులు శెట్టి జ్ఞాపకార్థం బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు ఇచ్చారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ పేద పిల్లలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. తాము కూడా మా తండ్రి సహకారంతో చదువుకొని ఉన్నతస్థితికి చేరుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అలివేలు, పూర్వ విద్యార్థుల యూనియన్ సభ్యులు వెంకటరత్నం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



**వాకాడు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వాకాడు మండలంలోని బూడిదలవాగు గ్రామానికి చెందిన ఆడి జయరామయ్యకి మంజూరు అయిన 30 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు ఆ కుటుంబానికి మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధు సూధన్ రెడ్డి అందించారు.

## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసిన మండల నాయకులు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని గురువారం రాష్ట్ర మన జీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, గంగాధర నెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాసాగర్ రెడ్డి నేతృత్వంలో తాడేపల్లిలోని వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డితో బేటీ అయిన నాయకులు పిల్లారి కుప్పం గిరిధర్ రెడ్డి,కామసాని లోకేష్ రెడ్డి,పండికుంట దేవరాజుల రెడ్డి, జ్యోతినాథ్, వినోద్ రెడ్డి,రూపేష్ గంగాధర నెల్లూరు పెనుమూరు మండలంలో సంబంధించిన పలు సమస్యలను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు,పార్టీ బలోపేతం అంశాలపై విస్తృతంగా చర్చ జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డిభవిష్యత్తులో పార్టీ ప్రతిష్ట తో పాటు బలోపేతం దిశగా కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేయాలని వైస్ జగన్ మోహన్ రెడ్డి సూచించినట్లు నాయకులు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న ప్రతి నాయకుడు కార్యకర్తకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## గంజాయి కేసులో ఇద్దరుకి 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్ వారి ఆదేశాలు, మార్గదర్శకత్వంలో గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ, నేరస్తులకు కఠిన శిక్షలు పడే విధంగా జిల్లా పోలీసులు సమర్థవంతంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సూళ్లూరుపేట టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన గంజాయి అక్రమ రవాణా కేసులో, మొదటి అదనపు జిల్లా న్యాయస్థానం (ఏడిజె), నెల్లూరు వారు ఇద్దరు ముద్దాయిలకు 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.1,00,000 జరిమానా విధిస్తూ తీర్పు గురువారం వెలువరించినారు. ఈ కేసు వివరాల ప్రకారం, తేది: 10.09.2018 న ఉదయం 09.30 గంటలకు, అందిన సమాచారం మేరకు సూళ్లూరుపేట టౌన్ పరిధిలోని మన్నారు, పోలూరు క్రాస్ రోడ్, ఎన్ హెచ్ -16 వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, నెల్లూరు వైపు నుండి వస్తున్న లారీని తనిఖీ చేయగా, అందులో 100 ప్యాకెట్లలో ఉన్న మొత్తం 200 కిలోల గంజాయి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి, లారీలో ప్రయాణిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. ఈ మేరకు సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. తగిన సాక్ష్యాలు సేకరించి, ప్రాసిక్యూషన్ వారు నేరాన్ని కోర్టులో రుజువు చేయడంతో ఈనెల 29వ తేదీ మొదటి ఎడిజె కోర్ట్, నెల్లూరు వారు ఇద్దరు ముద్దాయిలకు 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష ఒక్కొక్కరికి రూ.1 లక్ష జరిమానా విధించారు. ఈ కేసులో అప్పటి సూళ్లూరుపేట సిఐ ఎన్. కిషోర్ బాబు ముద్దాయిలను అరెస్ట్ చేసి, 200 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు పూర్తి చేశారు. తదుపరి, ప్రస్తుత సిఐ ఎం. మురళీ కృష్ణ , సూళ్లూరుపేట కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ ఎస్.కే. ఖాజా హుస్సేన్, కోర్ట్ లైసన్ హెడ్ కానిస్టేబుల్ ఆర్. బ్రహ్మానందం సమన్వయంతో సాక్షులను సరైన సమయంలో కోర్టులో హాజరు పరచి, ముద్దాయిలకు కఠిన శిక్షలు పడేలా కీలక పాత్ర పోషించారు.ఈ కేసులో నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు ని అప్పటి సిఐ ఎన్. కిషోర్ బాబు, ప్రస్తుత సిఐ ఎం. మురళీ కృష్ణ, కోర్ట్ సిబ్బంది ఎస్.కే. ఖాజా హుస్సేన్, ఆర్. బ్రహ్మానందంలను అభినందించారు.

## ప్రతి ఒక్కరూ జవాబుదారీతనంతో మెలగాలి : వీసీ తాత నర్సింగరావు

- విద్యాలయానికి బోధనేతర సిబ్బంది వెన్నెముక
- బోధనేతర సిబ్బంది నైపుణ్యాభివృద్ధి శిక్షణ సభలో వీసి




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విధులు నిర్వహించే ఉద్యోగులు జవాబుదారీతనంతో మెలగాలని, పని ఒక ఆరాధన అనే భావంతో విద్యార్థులకు, సంస్థకు సేవ దేవుని సేవగా భావించాలని ఎస్వీయూ విసి తాత నర్సింగరావు తెలిపారు. ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ, రూసా 2.0 ద్వారా ఎస్వీయూలో బోధనేతర సిబ్బంది మూడవ బ్యాచ్ 25 రోజులపాటు జరిగే నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభమైంది. గురువారం ఎస్వీయూ సెనేట్ హాల్లో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఎస్వీయూ విసి ప్రొఫెసర్ తాత నర్సింగరావు, రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ముఖ్య అతిథులుగా హాజరై ప్రిన్సిపాల్స్, రూసా కోఆర్డినేటర్లుతో కలసి శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. విసి మాట్లాడుతూ పరిపాలన వ్యాయామం కాదని, పారదర్శకత, సేవాతత్పరతతో విశ్వవిద్యాలయం మరింత బలోపేతానికి కృషి చేయాలన్నారు. బోధ నేతర సిబ్బంది విశ్వవిద్యాలయానికి వెన్నుముక లాంటి వాళ్ళని, అడ్మిషన్లు, పరీక్షలు, స్కాలర్‌షిప్‌లు, జీతం, ఆడిట్‌లు, డిజిటల్ రికార్డులు, ఫిర్యాదుల పరిష్కారానికి వారి నైపుణ్యంపై ఆధారపడి ఉంటుందన్నారు.ఆచార్య అప్పారావు మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని, కంప్యూటర్ టైపింగ్, డేటా ఎంట్రీ, పరీక్షల డేటా ఆన్లైన్, ఇ ఫైలింగ్ వంటి అంశాలలో నైపుణ్యం ఈ ట్రైనింగ్ లో నేర్చుకోవాలని, వీలైనంత త్వరగా విద్యార్థుల పనులు పూర్తి చేసి పెట్టాలని కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు శిక్షణ ద్వారా వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంచడానికి, డాక్యుమెంటేషన్ నాణ్యతను మెరుగుపరచడానికి, అన్ని పరిపాలనా విభాగాలలో వేగాన్ని, కంప్యూటర్ ఫైలింగ్, వివిధ ఫైళ్లు రాసే విధానం తెలుసుకోవడానికి ఉపకరిస్తుందన్నారు. 25 రోజులు పాటు కొనసాగే ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లుగా జాయింట్ రిజిస్ట్రర్లు బి.చంద్రయ్య, ఎస్ వెంకటరమణ, అసిస్టెంట్ రిజిస్ట్రర్ ఎ మణి, ఎస్వీయూ నాన్-టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు జి శ్రీధర్, కార్యదర్శి ఎన్.సుబ్రహ్మణ్యం వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమంలోఆచార్య కె.సుధారాణి, ఆచార్య ఓ.వి.ఎస్.రెడ్డి, ఆచార్య ఎం. వెంకటేశ్వర్లు, ఆచార్య సిహెచ్. డి.వి.సుబ్బారావు, రూసా కోఆర్డినేటర్ ఆచార్య ఎం.బాలాజీ ఆఫీసర్ జి.నాగేష్ పాల్గొన్నారు.

## లోక కళ్యాణం కోసం హిందువులు కలిసి ఉండాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** లోక కళ్యాణం కోసం హిందువులంతా కులాల పేరుతో పార్టీల పేరుతో భాషల పేరుతో ప్రాంతాల పేరుతో వైశ్యామ్యాలు పెంచుకోకుండా అందరూ కలిసి కట్టుగా నడవాలని భువనేశ్వరి పీఠాధిపతులు కమలానంద భారతి స్వామీజీ అన్నారు. గురువారం వెదురుకుప్పం మండల కేంద్రంలోని ద్రౌపదిసమేత ధర్మరాజుల గుడిలో జరిగిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన హిందూ కుటుంబ వ్యవస్థ సనాతన ధర్మం అత్యంత పురాతనమైనవని నేడు ఈ ధర్మాన్ని ఆచరించడానికి అనుసరించడానికి ప్రపంచం ఉవ్విల్లూరుతున్నదని అన్నారు. లోక కళ్యాణానికి హైందవ ధర్మమే పునాదని అన్నారు. అనంతరం ప్రతాప్ స్వామీజీ మాట్లాడుతు బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో హిందువులందరూ ఖండించాలన్నారు. బంగ్లాదేశ్ లో దీపు చెందుదాస్ ని సజీవ దహనం చేయడం దారుణమని అందుకు మనం సృత్యుంజలి ఘటించాలన్నారు. చివరిగా ముఖ్య వక్త రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచార ప్రముఖ్ మహేశ్వర్ మాట్లాడుతూ పంచ పరివర్తన ఈ సమాజం నాది, ఈ కుటుంబం నాది,స్వదేశీ వస్తువులు వాడకం మాత్రమే వాడాలి, ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలి, పౌర విధులను ఆచరించినప్పుడే మనం మన రాజ్యాంగాన్ని మన సమాజాన్ని గౌరవించదగిన వాళ్ళు అవుతామని అన్నారు. అనంతరం బంగ్లాదేశ్ సజీవ దహనానికి గురైన దీపు చందుదాస్కు నిమిషం పాటు మౌనంగా సృత్యుంజలు ఘటించారు కార్యక్రమం ప్రారంభంలో ర్యాలీతో ప్రారంభమైన కార్యక్రమం ప్రసాద వితరణతో ముగిసింది.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చిన్నారుల లవకుశ ప్రదర్శన అద్భుతంగా ప్రదర్శించారు.అనంతరం కార్యక్రమం భోజనాలతో పూర్తయింది. కార్యక్రమంలో సుమారు 600 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు.

## శ్రీరామ తుళ్లూరిని కలిసిన జనసేన నాయకులు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పిఠాపురం జనసేన పార్టీ ఆఫీస్ నందు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తుళ్లూరి ని మర్యాదపూర్వకంగా గురువారం కలవడం జరిగిందని, పుంగనూరు నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల గురించి తెలియజేయడం జరిగిందని, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ను త్వరలోనే తెలియజేయాలని కోరామని దానికి ఆయన స్పందిస్తూ మరి కొద్ది రోజుల్లోనే నియోజకవర్గ ఇంచార్జ్ నీ ప్రకటిస్తామని తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో హరి నాయక్. వి.వెంకటేష్. సోమల మండలం హరి నారాయణ, బండార్ రఘు, వై ప్రకాష్, వి ప్రభు కుమార్, పులిచెర్ల ఎం చంద్రబాబు, ముని చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారాన్ని మానుకోండి

- ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్

**కార్వేటి నగరం: మేజర్‌న్యూస్ :** వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని ప్రభుత్వ విప్ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం, కార్వేటినగరం మండలం, వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయాన్ని శుద్ధి చేశారు. అనంతరం ఆలయం ఎదుట గురువారం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డు కల్తీ వైసిపి ప్రభుత్వం లోనే జరిగిందన్నారు.వైసిపి పార్టీ భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమాలు, దౌర్జన్యాలు, కల్తీలు జరిగితే నేడు కూటమి ప్రభుత్వం పై దుష్ప్రచారం చేయడం నీచమైన చర్య అని పేర్కొన్నారు. వెంటనే వైసిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఎన్నడు లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చంగల్రా యాదవ్ చంగల్రాయ్ యాదవ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వి.రాజన్, మండల శాఖ అధికారులు, తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశు బీమా సద్వినియోగం చేసుకోవాలి



**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** పాడి రైతులు పశు బీమా పథకంను సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్య అధికారిణి ఉష తెలిపారు. గురువారం రొంపిచెర్ల మండలంలో చెంచమరెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ, పిచ్చిగుంట్లవారి పల్లిలో ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 98 పశువులకు పిడుదల మందు పిచికారి, నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే 24 పశువులకు గర్భకోస పరీక్షలు చేశారని తెలిపారు. ఒక వేళ పశువు ప్రమాదవశాత్తు మరణిస్తే పశుపోషకులు ఆర్థికంగా నష్టపోకుండా ఆదుకునేందుకు ప్రభుత్వం పశు బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని తెలిపారు. ఉత్పాదక దశలో ఉన్న ఆవులు ఒకసారి ఈనిన 2 నుండి 10 సంవత్సరాల ఆవులకు పథకం వర్తిస్తుందన్నారు. రూ 30 వేలు విలువచేసే పశువులకు పశు బీమా ప్రీమియంగా 15 శాతం రూ. 298 రైతు వాటాగా చెల్లించవలసి ఉంటుంది. మిగిలిన 85 శాతం బీమా ప్రీమియం సబ్సిడీ రూ.1920 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఒక కుటుంబానికి లేదా రేషన్ కార్డు కు గరిష్టంగా 10 పశువులకు నమోదు చేసుకోవచ్చునితెలిపారు. నమోదు చేసుకున్న పశువులకు మూడు సంవత్సరాల పాటు కాలపరిమితి ఉంటుందన్నారు. కావున రైతులందరూ పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది నవ్య శ్రీ, మోహిత్, రాజేష్, రాజశేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో

# శ్రీవల్లి దేవసేన సమేత కుమారస్వామి గ్రామోత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భీష్మ ఏకాదశి సందర్భంగా శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ కుమార స్వామి, శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి గ్రామోత్సవాన్ని కనులు పండుగ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్, సంబంధం గురుకుల్, సూపర్డెంట్ నాగభూణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి ఉభయదారులు టి.వి.ఎస్.దుర్గప్రసాద్, విద్యుల్ లత, నరసింహారావు, దేవస్థానం అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



# మార్చి 3న చంద్ర గ్రహణం కారణంగా శ్రీవారి ఆలయం మూత

**తిరుమల, మేజర్‌న్యూస్:** చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ ఉదయం 9 నుండి సాయంత్రం 7.30 గంటల వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని సుమారు 10.30 గంటల పాటు మూసివేయనున్నారు.మార్చి 3వ తేదీ సాయంత్రం 3.20 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 6.47 గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సాయంత్రం 7.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం శ్రీవారి దర్శనం భక్తులకు 8:30గం నుండి పునః ప్రారంభవుతుంది.

**ఆర్జితసేవలు, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు...** చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ మంగళవారం అష్టదళ పాద పద్మారాధన సేవను, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.వీటితో పాటు ఆరోజున వీఐపీ బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి దర్శనాలు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, చంటి పిల్లల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, దాతలు, ఎన్‌ఆర్‌ఐ దర్శనాలను కూడా రద్దు చేయడం జరిగింది.శ్రీవారి భక్తులు ఈ విషయాలను గమనించి తమ తిరుమల యాత్ర ప్రణాళికను రూపొందించుకోవాల్సిందిగా కోరడమైనది.

# హోరా హోరీగా పాలిటెక్నిక్ క్రీడా పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఎస్‌వి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో హోరాహోరీగా జరిగాయి. ఈ క్రీడా పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాలిటెక్నిక్ కళాశాలల నుంచి పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఎస్.వి.ప్రాంతీయ సంయుక్త సంచాలకులు నిర్మల్‌కుమార్ ప్రియ ముఖ్యఅతిథిగా హాజరై వివిధ క్రీడావిభాగాలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను అభినందించారు. పోటీలలో గెలుపొందిన బాలురు, బాలికల జాబితాను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ద్వారకనాథ్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రాజీవ్, అధ్యాపకులు సిబ్బంది వివిధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి జత కర్ణపత్రముల బహుకరణ

**తిరుపతి బ్యూరో, మేజస్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి హైదరాబాద్‌కు చెందిన కె.దీపక్ గురువారం ఉదయం 178 గ్రాముల బరువు కలిగిన బంగారు, రాళ్లతో పొదిగిన జత కర్ణపత్రములను బహుకరించారు. దాదాపు రూ.23 లక్షల విలువైన ఈ జత కర్ణపత్రములను టిటిడి అధికారులకు దాత అందజేశారు. శ్రీపద్మావతి అమ్మవారి దర్శనానంతరం దాతకు టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, సూపరింటెండెంట్ సురేష్, ఏవీఎస్వో రాధాకృష్ణ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, ప్రసాద్ పాల్గొన్నారు.



# తెప్పపై ఆండాళ్ సమేత శ్రీ కృష్ణస్వామివారి విహారం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి తెప్పోత్సవాల్లో భాగంగా నాలుగోరోజు గురువారం సాయంత్రం ఆండాళ్ సమేత శ్రీకృష్ణస్వామి వారు తెప్పలపై విహరించి భక్తులకు అభయమిచ్చారు.



ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఆండాళ్ సమేత శ్రీకృష్ణస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో అబిషేకం చేశారు.అనంతరం సాయంత్రం 6.30 నుండి రాత్రి 8గంటల వరకు ఆండాళ్ సమేత శ్రీకృష్ణ స్వామివారు తెప్పపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. అనంతరం ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. శుక్రవారం నుండి శ్రీ గోవిందరాజస్వామి వారు శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో కలిసి తెప్పపై ఏడు చుట్లు చుట్టి భక్తులకు కనువిందు చేస్తారు. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమా చార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈఓ శాంతి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# వరదరాజస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### ఆలయ ప్రాంగణాన్ని పసుపు, కుంకుమ, పాలు, నీటితో శుభ్రం... ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపురంలో వెలసిన శ్రీ వరదరాజస్వామి ఆలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ ఉపాధ్యక్షుడు మునిరత్నం, పీకేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రాజశేఖర్, టీటీడీ బోర్డు సభ్యులు శాంతారామ్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని పసుపు, కుంకుమ, పాలు, నీటితో శుద్ధి పరిచారు. అనంతరం ఆలయం ఎదుట మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమాలు జరగలేదన్న వాదన పూర్తిగా అవాస్తవమని ఆరోపించారు. ప్రపంచ వ్యాప్తంగా భక్తి భావంతో కొలిచే కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వెలసిన తిరుమలలో కూడా అక్రమాలు కొనసాగాయని తీవ్రంగా విమర్శించారు. పరమ పవిత్రంగా భావించే స్వామివారి నైవేద్య సమర్పణలో, ప్రతినిత్యం భక్తులకు నిర్వహించే అన్నదానంలో, భక్తులకు అందించే స్వామివారి శేష వస్త్రాలలో, ముఖ్యంగా పరకామణిలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయన్నారు. అంతేకాక ప్రపంచవ్యాప్తంగా అత్యంత పవిత్రంగా భావించే స్వామివారి లడ్డు ప్రసాదంలో సైతం కల్తీనెయ్యి వినియోగించి భక్తుల విశ్వాసాలను వంచించినట్టు పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందే తెలుగుదేశం



పార్టీ స్వామివారి లడ్డు ప్రసాదంలో వాడే నెయ్యిలో కల్తీ జరుగుతోందని ఆరోపించిందని గుర్తుచేశారు. అయితే అప్పటి అధికార వైసీపీ ప్రభుత్వం వాటిని తప్పుదోవ పట్టిస్తూ ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. నేడు సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం జరిపిన విచారణలో లడ్డు ప్రసాదంలో కల్తీనెయ్యి వినియోగం జరిగినట్టు ధ్రువీకరణ అయిందన్నారు. అప్పట్లో మొత్తం 1.60 కోట్ల లీటర్ల నెయ్యిని లడ్డు ప్రసాద తయారీలో వినియోగించగా, అందులో 60 లీటర్ల వరకు కల్తీ నెయ్యి వినియోగం జరిగిందని ఆరోపించారు. సాంప్రదాయబద్ధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీసమేతంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. అయితే జగన్మోహన్ రెడ్డి డిక్లరేషన్ మీద సంతకం పెట్టమంటే సంతకం కూడా పెట్టలేదని ఎద్దేవా చేశారు. తప్పులు చేసిన వైసీపీ నాయకులను ప్రజలే ప్రశ్నించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, అడ్వైజర్ రాజ కుమార్, క్లస్టర్ ఇంచార్జి కన్నన్, పలువురు నాయకులు, కార్యకర్తలు,స్థానిక భక్తులు పాల్గొన్నారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 75 వవారం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంను పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి,గంధం శ్రీను, డాక్టర్ నక్క ప్రసాద్, ఆరిఫ్, మనీ, ప్రదీప్ కుమార్, నవీన్, భాను ప్రకాష్, కల్లిపూడి వెంకటేష్, మహర్షి రెడ్డి, ముని చంద్ర, చందు, జానీ, రాజా, సాయి, లివీర మహిళలు, శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత,పేట శారద, బత్తెమ్మ, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బియ్యపు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ సిపాయి జన్మదినం వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** చిత్తూరు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం జన్మదినం వేడుకలు గురువారం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం జన్మదినం సందర్భంగా పట్టణంలో వైస్సార్సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కేక్ కట్ చేసి వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జన్మదినం వేడుకలను నిర్వహించారు. అనంతరం వైయస్సార్ సర్కిల్ వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాణిజ్యీకరణపై వర్క్ షాపు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పద్మావతి మహిళా వర్సిటీ పీఎం ఉషా ఇంటర్నేషనల్ మ్యాచింగ్ గ్రాంటు ప్రాజెక్టు పరిశోధనల ఆధ్వర్యంలో ఉన్నత విద్యాసంస్థలలో హరిత ఆవిష్కరణల వాణిజ్యకరణపై రెండు రోజులు పాటు తలపెట్టిన వర్క్ షాప్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఐటి ప్రొఫెసర్ డా.ఏకాంబరం బాలరామన్ హరిత సాంకేతికతల అభివృద్ధిలో పరిశోధన పేటెంట్ల పాత్రపై ఉపన్యాసం ఇచ్చారు. అనంతరం జరిగిన ప్యానల్ చర్చలో ప్రొఫెసర్ డా.అనురాధ, ఐఐటి ప్రొఫెసర్లు డా ఏకాంబరం బాలరామన్, డా.ఈశ్వరయ్య రామిరెడ్డి, డా.అంబ్రిష్ సక్సేనా విశ్వవిద్యాలయాల హరిత పేటెంట్ల వాణిజ్యీకరణలో ఎదురయ్యే సవాళ్లపై చర్చించారు. మధ్యాహ్నం ఐఐటి ప్రొఫెసర్ డా. షిహాబుద్దీన్ ఎం.మాలియెక్కల్ నానో టెక్నాలజీని ప్రయోగశాల నుంచి మార్కెట్‌కు తీసుకెళ్లే విధానాలను వివరించగా, ఎయు ప్రొఫెసర్ వి.రాజ్యలక్ష్మి హరిత ఆవిష్కరణలు విధాన రోడ్‌మ్యాప్‌పై ఉపన్యాసం ఇచ్చారు. చివరగా ప్రొఫెసర్ డా.ఎం. విద్యావతి, ఐఐటి ప్రొఫెసర్లు డా.దారా అజయ్, డా.అరవింద్ పాండే, మిస్టర్ చర్చ్ అవినాష్ పాల్గొని ఆర్థిక అడ్డంకులను అధిగమించడం పరిశ్రమలతో అనుసంధానాన్ని బలోపేతం చేయడం ద్వారా అకాడమియా ఇండస్ట్రీ మధ్య గ్యాప్‌ను తగ్గించడం అనే అంశంపై ప్యానల్ చర్చతో చర్చించారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు.



# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- సిఐటియు నాయకులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అంగన్వాడిలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఉదయం గూడూరు సిడిపిఓకు వినతి పత్రం చేశారు. ఫిబ్రవరి 12వ తేదీన జరుగునున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఏపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో సి.డి.పి.ఓ. ఎస్‌కె మహబూబికి అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు, ఏ ఇంద్రావతి, బిఎస్ ప్రభావతి సెక్టార్ లీడర్లు ఇ పెంచలమ్మ, ఎస్ లక్ష్మి, బి మంగమ్మలు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా గూడూరు సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య మాట్లాడుతూ 4 కార్మిక కోడ్లను మరియు వాటి నియమాలను రద్దు చేయాలని, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లను కార్మికులుగా గుర్తించి ట్రేడ్ యూనియన్ హక్కులు కల్పించాలని, అంగన్వాడీలకు నెలకు రూ.26,000/-లు, కనీస వేతనాలు, మరియు 10,000 పెన్షన్ చెల్లించాలని, ఐ.సి.డి.ఎస్ ప్రైవేటీకరించ రాదన్నారు. ఎఫ్ఆర్ఎస్ ఇ-కెవైసీ పేరుతో లబ్దిదారులను తొలగించరాదని, డిజిటలైజేషన్ ఎఫ్ఆర్ఎస్ పేరుతో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లను వేధించకూడదని, పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం



కోసం ఫిబ్రవరి 12వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగా గూడూరు హెడ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయ పోస్ట్ మాస్టర్ ఎస్‌కె నజీముద్దీన్, కె చంద్రశేఖర్ డివిజనల్ కార్యదర్శి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ నోటీసు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ సి.ఐ.టి.యు నాయకులు జోగి శివకుమార్, గండికోట మధు, భూలోక మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జీతాలు పెంచాలి

**నగరి, మేజర్ న్యూస్:** ఉద్యోగ భద్రత కల్పించి పని బారం తగ్గించాలి. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందా మర్తై నగరి నియోజకవర్గం నింద్ర మండలం అశ కార్మికులు జనరల్ బాడీ సమావేశం ఆ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు దివ్యభారతి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చెందమార్తై మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు రోజు గ్రామాల్లో ప్రజల యొక్క ఆరోగ్య సమస్యలను గుర్తించి వారిని చైతన్యపరిచి ఆరోగ్య పరంగా చైతన్యపరిచి ప్రజలను కాపాడుతున్నారు. గర్భవతులను గుర్తించి వారికి నిరంతరం పర్యవేక్షిస్తూ తల్లి బిడ్డలను కాపాడుతున్న ఆశాల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రభుత్వము అమలుపరిచే అన్ని పథకాలను ప్రజలకు చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు , అలాంటి ఆశ కార్యకర్తలకు 2006 సంవత్సరం నుంచి పనిచేస్తున్నప్పటికీ వారికి పనికి తగ్గ పారితోష ఇవ్వడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి గ్రామాల్లో పట్టణాల్లో గర్భవతులకు నిత్యం పర్యవేక్షించి వాళ్ళని ఆరోగ్యవంతంగా చూసుకుంటున్నారు అలాంటి ఆశా కార్యకర్తలకి కనీస వేతనాలు ఇవ్వాలని అనేక పోరాటాలు చేస్తున్న స్పందన లేదు. నిత్యవసర ధరలు రోజురోజుకు పెరుగుతున్న వారికి జీతాలు మాత్రం పెంచడం లేదు. రోజురోజుకు పని భారం పెరుగుతున్నది. కావున ప్రభుత్వాలు వెంటనే



స్పందించి ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించి పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళా కార్మికులకు అధికారానికి వచ్చిన వెంటనే వేతనాల పెంచి వారి కుటుంబాలు ఆదుకుంటామని హామీ ఇచ్చే రెండు సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వం స్పందించలేదు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీతాలు పెంచి పని బారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చెందమార్తై , జిల్లా ఉపాధ్యక్షురాలు దివ్యభారతి నింద్ర పిహెచ్చి నాయకులు గౌరీ బ్యూల శ్రీదేవి సుశీల వాణి విజయశాంతి పాల్గొన్న ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక ఆచారాలలో వైష్ణవ ఆగమం శాశ్వత పాత్ర

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** దేవాలయ సంప్రదాయాలు ఆధ్యాత్మిక ఆచారాల నిలకడలో వైష్ణవ ఆగమాల శాశ్వత పాత్రని విసి ప్రొఫెసర్ ఎస్సార్



కృష్ణమూర్తి అన్నారు. ఇందిరా గాంధీ రాష్ట్రీయ కళా కేంద్రం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో వైఖానసాగమే ఉత్సవవిచారః అనే అంశంపై వైష్ణవ ఆగమాల ఉపన్యాసం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీటీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైష్ణవ ఆగమ సంప్రదాయాలు తాత్విక క్రియ కళా పాలు సాంస్కృతిక అంశాలపై ప్రముఖ పండితులు విద్యావేత్తలు చర్చించారు. డా.కె.టి.వి.రాఘవన్ మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞాన పరిరక్షణలో సంస్థల మధ్య సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ సి.రంగనాథన్ సమకాలీన కాలంలో ఆగమ అధ్యయనాల అకాడమిక్ ప్రాధాన్యతను వివరించారు. టిటిడి ఎస్ వి అగ్రికల్చర్ మాజీ ప్రిన్సిపాల్ డా.మురళీకృష్ణ పరశరం, ఆగమ విభాగాధిపతి ప్రొఫెసర్ వి.ఎస్.విష్ణు భట్టాచార్యులు మాట్లాడుతూ ఆగమ సాహిత్యం, సంప్రదాయ శాస్త్రాలు సాంస్కృతిక ఆచారాల మధ్య ఉన్న అంతరశాఖ సంబంధాలను ప్రస్తావించారు. అనంతరం స్వచ్ఛంద సేవకుల సత్కారం, ప్రమాణ పత్రాల పంపిణీ చేశారు.

## ప్రత్యేక ఉపాధ్యాయులు, థెరిపిస్ట్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం సహకారంతో తిరుపతి, చిత్తూరు, కడప, అనంతపురం, తిరుత్తణి ప్రాంతాల్లో రాష్ట్రీయ సేవా సమితి(రాస్)నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రతిభావంతుల పాఠశాలల్లో ఖాళీగా నున్న ప్రత్యేక ఉపాధ్యాయులు, థెరిపిస్ట్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి, అనంతపురం ప్రత్యేక పాఠశాలలు, రేణిగుంట వనస్థలి ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలో ఒక్కొటి చొప్పున ఖాళీగానున్న పోస్టు స్పీచ్ థెరిపిస్ట్(పార్టమ్)-3కు డిప్లొమా ఇన్ హియరింగ్, ల్యాంగ్వేజ్ అండ్ స్పీచ్ లేదా బీఎస్సీ(ఏఎస్ఎల్పీ) అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అలాగే కడప, చిత్తూరు ప్రత్యేక పాఠశాలల్లో ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులు ఒక్కొక్కటి చొప్పున 2 పోస్టులకు స్పెషల్ ఎడ్యుకేషన్ బీఎడ్(ఐడీ) అర్హత కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. అలాగే ఇవే పాఠశాలలో ఒక్కొక్కటి చొప్పున ఖాళీగానున్న రెండు ప్రైమరీ టీచర్ పోస్టులకు డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్(ఐడీ) విద్యార్హత కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే ప్రత్యేక ఉపాధ్యాయుల అభ్యర్థులకు రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఆర్సీఐ)లో గుర్తింపు తప్పనిసరిగా ఉండి 18 నుంచి 40 ఏళ్లలోపు వయస్సు కలిగిన అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ప్రధాన కార్యదర్శి, రాష్ట్రీయ సేవా సమితి(రాస్), అన్నమయ్య మార్గ్, ఎయిర్ బైపాస్ రోడ్డు, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517502 చిరునామాకు పంపాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 0877-2242404, 48500382542లను సంప్రదించాలని తెలియజేశారు.

## మాజీ సీయంను కలిసిన కిలివేటి కామిరెడ్డి

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** వైసీపీ అధినేత మాజీ సీయం జగన్ మెహన్ రెడ్డి ను తాడేపల్లి వైసీపీ క్యాంప్ కార్యలయంలో సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కిలివేటి సంజీవయ్య, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని శాలువాతో సత్కరించి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సీయం వై.జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని,కందుకూరు నియోజకవర్గాన్ని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం నియోజకవర్గంలోని పలు తాజా రాజకీయ విషయాలను వారితో చర్చించారు.





## సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా సాయి ప్రసాద్

**పుంగనూరు మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని చౌడేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా సాయిప్రసాద్ గురువారం చౌడేపల్లి పోలీస్ స్టేషన్ నందు బాధితులు స్వీకరించారు. ఆయనకు స్టేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈయన గతంలో 2009లో సదుం సబ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేశారు.

## మహిళా సమైక్య సభ్యులు ఈసైకిల్లో నమోదు

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు పురపాలక సంఘం నందు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సబ్సిడీతో అందిస్తున్న ఈ సైకిల్‌లను పలమనేరు పురపాలక సంఘం సంబంధించి మహిళా సమైక్య సభ్యులు నమోదు కాబడిన 250 మంది ఈ సైకిల్ లబ్ధిదారుల స్పెషల్ రిజిస్ట్రేషన్ ఎంట్రీ కార్యక్రమం నందుకు కుప్పం నందు హాజరుకావలెను. మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం రూ 36వేలు విలువ గల ఈ సైకిల్ లను సబ్సిడీపై 24 వేలకే అందిస్తుందని ఈఎంఐ సౌకర్యం కూడా కలదని తెలిపారు. పెరుగుతున్న వాతావరణ కాలుష్య దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఈ సైకిల్ లను వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. కుప్పంలో గురువారం ఏకకాలంలో5555 ఈ సైకిల్లను పంపిణీ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిన్నిస్ రికార్డును సృష్టించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, ప్రజా ప్రతినిధులు గిరి, కౌన్సిలర్ కిరణ్,బిఆర్సి కుమార్, పట్టణ అధ్యక్షులు కుట్టి, ఏరియా ఆసుపత్రి చైర్మన్ నాగరాజ్, భాస్కర్ యాదవ్, సీఎంఎం బాబా, ఆర్పీలు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ మణి

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలోని డీకేపల్లి సర్కిల్లో పోలీస్ శాఖ సూచనల మేరకు స్థానిక మాజీ సర్పంచ్ మణి, కౌన్సిలర్ కస్తూరి వేలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. డీకేపల్లి గ్రామ సర్కిల్‌లో ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా కుప్పం డీఎస్పీ పార్థసారథి, కుప్పం అర్బన్ సీఐ శంకరయ్య సూచనల మేరకు మాజీ సర్పంచ్ మణి, కౌన్సిలర్ వేలు తమ సొంత ఖర్చులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కుప్పం ఎస్సై బాబు మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న రాకపోకలు, అనుకోని ఘటనలను పర్యవేక్షించడంతో పాటు, నేరాలను నియంత్రించడంలో ఈ సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎస్సై బాబు తెలిపారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన మాజీ సర్పంచ్ మణి, కౌన్సిలర్ వేలుని గ్రామస్తులు అభినందించారు. ఇరువురు మాట్లాడుతూ గ్రామంలో శాంతి భద్రతలు మరింత మెరుగుపడాలని, ప్రజలు భయంలేకుండా జీవించాలనే ఉద్దేశంతో ఈ చర్య చేపట్టామన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం ఎస్సై బాబు, హెడ్ కానిస్టేబుల్ చక్రపాణి, పిసి సుబ్రమణి, డికెపల్లి మాజీ ఉప సర్పంచ్లు టికె.సోమశేఖర్, కే.ప్రకాష్, ఎమ్మార్పీఎస్ నాయకులు మురుగేష్ పాల్గొన్నారు.



## హ్యూమన్ రైట్స్ కార్యాలయం ప్రారంభం

**కుప్పం,మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలో సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో హ్యూమన్ రైట్స్ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. కౌన్సిల్ కుప్పం ప్రతినిధి తిమ్మరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిల్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి హాజరయ్యారు. కృష్ణమూర్తి మాట్లాడుతూ కార్యాలయ ప్రారంభానికి సహకరించిన కౌన్సిల్ సభ్యులకు, కుప్పం పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కౌన్సిల్ తరఫున మానవ హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. మానవ హక్కుల ఉల్లంఘనకు గురైన బాధితులు ఎటువంటి భయభ్రాంతులు లేకుండా తమ కార్యాలయాన్ని ఆశ్రయించవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, పట్టణ ప్రముఖులు, పురప్రజలు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ కోర్సు చేయాలని నిబంధనలను వెనక్కి తీసుకోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ సెమిస్టర్ లో తప్పనిసరిగా స్వయం ఆన్లైన్ కోర్సులు చేయాలని నిబంధనలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కో కన్వీనర్ అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనివర్సిటీ కరికులంను సవరించాలని గురువారం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ టాటా నర్సింగరావుకు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ గత అకాడమిక్ ఏడాదిలో అప్పారావు వీసీగా ఉన్న సమయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వందల మంది విద్యార్థులు పరిపాలన భవనం ముట్టడించడంతో స్వయం ఆన్లైన్ కోర్సులను కచ్చితంగా చేయాలనే నిబంధనను వెనక్కి తీసుకుంటామని, వచ్చే విద్యా సంవత్సరానికి పూర్తిగా కరికులం మార్చుతామని అధికారులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ ఆ హామీని గాలికి వదిలేసి తిరిగి విద్యార్థులపై భారం మోపే విధంగా స్వయం ఆన్లైన్ కోర్సులను తప్పనిసరిగా అమలు చేయడం దారునమని తెలిపారు. స్వయం కోర్సు చేస్తేనే పీజీ సర్టిఫికెట్ ఇస్తామంటూ లింక్ పెట్టడం అత్యంత దారుణమని, ఇది తరగతి గది విద్యకు చమరగీతం పాడినట్టేనని విమర్శించారు. యూనివర్సిటీ అనేది ప్రత్యక్ష బోధన, అకడమిక్ చర్చలు, ఉపాధ్యాయులతో ప్రత్యక్ష సంబంధం ఉండాల్సిన స్థలం కానీ, ఆన్లైన్ కోర్సుల ద్వారా విద్యను ప్రైవేటీకరణ దిశగా నడిపే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న మహిళా విశ్వవిద్యాలయంలో ఇటువంటి స్వయం కోర్సులు లేవని, అయినప్పటికీ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ముందుందని తెలిపారు. ఈ స్వయం ఆన్లైన్ కోర్సులను కచ్చితంగా చేయాలనే నిబంధన వల్ల దాదాపు 54 మంది అకాడమిక్ కన్సల్టెంట్లకు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. యూజీసీ ఎక్కడా స్వయం కోర్సును తప్పనిసరి చేయాలని సూచించలేదని, కేవలం ఒక ఆప్షన్‌గా మాత్రమే సూచించిందని స్పష్టం చేశారు. విద్యార్థులపై బలవంతంగా ఆన్లైన్ కోర్సులు మోపడం విద్యా విధ్వంసమేనని అన్నారు. స్వయం ఆన్లైన్ కోర్సు అమలు చేయకుండా అడ్డుకుంటామని, భవిష్యత్తులో యూనివర్సిటీ పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన విసి ఇతర సెంట్రల్ యూనివర్సిటీలు, రాష్ట్ర యూనివర్సిటీలతో చర్చించి సాధ్యాసాధ్యాలు పరిశీలించి స్వయం ఆన్లైన్ కోర్సును వెనక్కి తీసుకునే దిశగా చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే చెల్లించిన ఫీజులను తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు పవిత్ర, ఉపాధ్యక్షులు వినోద్, వర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు అనిత, నరసన్న, నాయకులు షేక్షావలి, మధు, స్రవంతి, తిప్పేస్వామి, మనీ, మౌలా పాల్గొన్నారు.





## ఆక్రమిత భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి రూరల్ మండలం అమ్మ చెరువు గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు స్పందించారు. గురువారం సర్వే నంబర్ 11/1ఎ, 11/1బీలో 1.10 ఎకరాలు ప్రభుత్వ భూమిని స్వాధీనం పరుచుకుంటూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఆ గ్రామ నివాసి, సిపిఎం జిల్లా కార్యదర్శి అయిన వందవాసి నాగరాజు పిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు స్పందించడం జరిగింది. స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమిలోని మామిడి ఫల సాయం వేలం ద్వారా స్థానికులకు దక్కేల అధికారులు చొరవ తీసుకోవాలని నాగరాజు కోరారు. వీఆర్వో లోకేష్ తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెతో నరేంద్ర మోడీ ప్రభుత్వం కళ్ళు తెరవకు తప్పదు

**పలమనేరు మేజర్‌న్యూస్:** ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల్ రాజు హెచ్చరిక మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని చట్టం రద్దు చేసుకోవాలని పని దినాలు 200 రోజులు పెంచాలని కూలీలకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని ఉపాధి హామీకి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని లేబర్ కోట్లను రద్దు చేసుకోవాలని కొత్త విత్తన చట్టం, నూతన విద్యుత్ చట్టం, గ్రామీణ పేదలకు మహిళలు రైతులు విద్యార్థులు గిరిజనులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ చేసిన చట్టాలు ఫిబ్రవరి 12వ తేదీ సమ్మెతో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసుకోవడానికి దిగిరాక తప్పదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల్ రాజు జోస్యం చెప్పారు. గురువారం సిపిఎం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ చిరంజీవి అమ్మ గారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం దేశంలో కూలీలకు కార్మికులకు చిన్న సన్నకారు రైతులకు మహిళలకు ఆదివాసి గిరిజనులకు వ్యతిరేకమైనటువంటి చర్యలు చేపట్టింది. ఇది ఈ దేశ భవిష్యత్తుకు ప్రమాదకరం నరేంద్ర మోడీ పెట్టుబడిదారులకు ఆదాని అంబానీలకు ఊడిగం చేస్తున్నాడని వారు మాత్రమే నరేంద్ర మోడీ ఓట్లు వేసి గెలిపించలేదు. అనే విషయం గ్రహించాలని ఎద్దేవా చేశారు. దేశవ్యాప్తంగా 12వ తారీఖున అన్ని రకాల వర్గాల ప్రజలు కార్మికులు సమ్మెబాట పట్టారు. ఇలాంటి పరిస్థితి స్వతంత్ర భారతదేశంలో ఎప్పుడు చూడలేదు అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గ్రామాలలో వలసల నివారణ కోసం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తెస్తే అలాంటి గాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని అదే గాంధీని చంపిన నాథూరామ్ గాడ్సే పేరుతో విబిజి రామ్ జి స్కీమును తేవడం గాంధీ పేరును అవమానించడమే కాకుండా అతన్ని ప్రజల నుంచి కనుమరుగు చేసి నాథూరామ్ గాడ్సేనే ప్రజల్లో హీరోగా నిలపాలనే కుట్ర బిజెపి చేస్తుందని దీన్ని ఈ దేశ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మరని హెచ్చరించారు. ఇప్పటికే ఈ చట్టంలో అనేక మార్పులతో ఉపాధి కూలీల ఉసరుతీస్తుంటే ఇప్పుడు పూర్తిగా ఆ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నం పార్లమెంట్లో మందబలం ఉందని నరేంద్ర మోడీ ప్రభుత్వం దుర్మార్గమైనటువంటి చట్టాలను చేయడం ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలి పెట్టుకుని హెచ్చరించారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగానికి పెద్దపీట వేయాల్సింది పోయి రాజ్యాంగంలోని హక్కులను కాలరాశి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే చర్యలు మోదీ ప్రభుత్వం చేపట్టింది. లోలోపు రాజ్యాంగాన్ని తోట్లుబడుస్తూ మనువాదాన్ని అమలు చేసే ప్రక్రియ ఆర్ఎస్ఎస్ చాప కింద నీరులా ఎన్డీఏ ప్రభుత్వం చేత చేపడుతున్నది. అంతేకాకుండా కార్పొరేట్ కంపెనీలతో ఎలక్షన్ బాండ్ల పేరుతో వేల కోట్ల రూపాయలు పెట్టుబడిదారుల నుండి పార్టీ నిధులు సమీకరించి దేశంలోనే అత్యంత ధనిక పార్టీగా బిజెపి అవతరించిందంటే ఈ పార్టీ ఈ ప్రభుత్వం ఎవరికి మేలు చేస్తుందో అర్థం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 12న జరుగు సమ్మెలో ఈ జిల్లాలోని కార్మికులు వ్యవసాయ కూలీలు ఉపాధి కూలీలు చిన్న సన్నకారు రైతులు ఉపాధ్యాయ ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేసి ఈ దేశంలో కార్మికుల యొక్క శక్తిని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తెలిసి వచ్చేలా కదలాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఈశ్వర్, బాలసుబ్రమణ్యం, రవికుమార్, రామ్మూర్తి, రూపవతి, అజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



# మహాశివరాత్రికి భక్తులకు మెరుగైన సేవలందించాలి

## శ్రీకాళహస్తి హిందు ధార్మిక మండలి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్** , మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా దేవస్థానం నిర్వహించు సమీక్ష సమావేశంలో తీసుకోవలసిన కొన్ని నిర్ణయాలు గురించి క్రింది సలహాలను శ్రీకాళహస్తి ఎమ్మెల్యేకి హిందూ ధార్మిక సమస్త కన్వీనర్ జీ రమేష్ బాబు ఎమ్మెల్యేకి ఎన్నోవించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారివారికి, దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మెన్ వారికి సమర్పించడమైనది. దక్షిణ కైలాసంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దేశవ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం, చరిత్ర వున్నది. ఏ ఏడాదికి ఆ ఏడాది పెరుగుతున్న భక్తులు సంఖ్యను దృష్టిలో వుంచుకొని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వారు ఎప్పటికప్పుడు పటిష్టమైన ప్రణాళికలతో అన్ని శాఖలు సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతూ వస్తున్నది. క్రింది సూచనలను స్వీకరించి పాటించిన యెడల మరింత వైభవంగా ఉత్సవాలు జరిగే అవకాశమున్నదని తమరి దృష్టికి తీసుకువస్తున్నాము. (1)తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించే రీతిలో స్వామి అమ్మవార్ల ఊరేగింపు సందర్భంగా దారిపొడవునా యిరువైపులా రోప్‌లను ఏర్పాటు చేయగలరు. (2) ఊరేగింపు సందర్భంగా వివిధ రకాలు కళారూపాలు, కళాకారులు, భజనలు, కోలాటములు, వాయిద్యాలు లాంటివి అన్నీ ఊరేగింపు రథములకు తగినంత దూరంగా, దారిపొడవునా (ఉదాహరణకు ఉత్సవ రథం పెండ్లి మండపం వద్ద వున్న పైన పేర్కొన్నవన్నీ భేరివారి మండపం దూరంలో వుంచిన నిర్వహించిన భక్తులు తోపులాటలు వుండవు. పైగా ప్రతి భక్తుడు తన కళ్ళారా ప్రతి అంశాన్ని చక్కగా దర్శించుకోగలడు, తృప్తిగా స్వామి అమ్మవార్లను పూజించుకోగలడు. ఉత్సవ విగ్రహములు వద్ద మాత్రమే ప్రధాన అర్చకులు వుండడం కారణంగా భక్తులు హారతి సమర్పణ చాలా ఇబ్బందిగా వుంటున్నది. అదనపు అర్చకులను ఉత్సవ రథముల ముందు ఏర్పాటు చేసినచొ భక్తులు తమ హారతులను ప్రశాంతంగా తీసుకునే అవకాశం వుంటుంది. మున్సిపల్ శానిటేషన్ వారు ఊరేగింపు జరుగుతున్న సమయంలో ఉత్సవ రథముల వద్దనే వున్న యెడల ఎప్పటికప్పుడు పరిశుభ్రత ఏర్పడే అవకాశం వున్నది. తద్వారా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయగలరు, నందిసేవ లాంటి ప్రత్యేక ఉత్సవ ఊరేగింపులు సందర్భంలో ఆకతాయిలు కావాలనే తోపులాటను సృష్టిస్తుంటారు. కావున అదనపు పోలీసు బలగాన్ని ఏర్పాటుచేసి, నిఘా వేయడం ద్వారా తోపులాటను అరికట్టవచ్చు. ఈ సూచనలను తమరు పరిశీలించి తగు చర్యలు తీసుకోగలరని కోరారు.



## ప్రభుత్వ భూమిని పేదలకు పట్టాలు ఇవ్వాలి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని ముమ్మారెడ్డిగుంట గ్రామ రెవిన్యూ లోని సర్వే నెంబర్ 1 లో ఉన్న 61 ఎకరాల భూమిని గ్రామంలోని దళితులకు పంపిణి చేయాలని గురువారం స్థానిక మండల తహసీల్దార్ సి. హెచ్ హరికృష్ణ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాదీనంగా ఉన్న ప్రభుత్వ భూమిని పుల్లూరు గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకొని సాగుకు సిద్ధంచేసుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ భూమిలో పెదలైన మేము గతంలో కరువు పని చేసి పొలాలుగా తీర్చుకున్నామని నీటి సౌకర్యం లేక బీడు గా వదిలేసామన్నారు. ఈ క్రమంలో పుల్లూరు గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు రాత్రికి రాత్రే జేసీబీ ల ద్వారా పొలాలు ఏర్పాటు చేసుకుంటున్నారని తహసీల్దార్ కు తెలిపారు. ఇప్పటికైన జిల్లా మండల స్థాయి అధికారులు స్పందించి ప్రభుత్వ భూములు నిరు పేదలకు ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అధ్యాపకులు లేని స్టడీ అవర్ ర్యాగింగ్‌తో సమానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జూనియర్స్ ను సీనియర్ విద్యార్థులు రాత్రిలో స్టడీ అవర్ పేరుతో కూర్చొని పెట్టి అధ్యాపకులు లేకుండా నిర్వహించడం పూర్తిగా ర్యాగింగ్ తో పరిగణిస్తామని ఓబిసి విద్యార్థి సంక్షేమ సంఘం రాయలసీమ అధ్యక్షుడు విజయ్ ఉత్తరాది అన్నారు. ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాలలో బుధవారం రాత్రి అధ్యాపకులు లేకుండా జూనియర్ విద్యార్థులను కూర్చొని పెట్టి స్టడీ అవర్ నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఓబిసి విద్యార్థి సంఘం నాయకులు అక్కడికి చేరుకొని విద్యార్థులను వారి వారి రూములకు పంపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నేత ఉత్తరాది విజయ మాట్లాడుతూ ఏ కళాశాలలోనైనా రాత్రి సమయంలో స్టడీ అవర్ నిర్వహించు కోవచ్చు అని కానీ అది అధ్యాపకులు ఆధ్వర్యంలోనే నిర్వహించాలన్నారు. కానీ అందుకు భిన్నంగా ఎస్జీఎస్ కళాశాలలో అధ్యాపకులు లేకుండా సీనియర్ విద్యార్థులు అధ్యాపక పాత్ర పోషించడం దారుణమని మండిపడ్డారు. ఇప్పటికైనా టిటిడి అధికారులు, ప్రిన్సిపల్ ఈ విషయాన్ని గ్రహించి రాత్రి స్టడీ అవర్ నిర్వహించే సమయంలో అధ్యాపకులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులు స్టడీ అవర్ తీసుకున్న నేపథ్యంలో ఏదన్నా జరగరాని సంఘటన జరిగితే అది కచ్చితంగా రాగింగ్ కింద పరిణిస్తామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి విద్యార్థి సంక్షేమ సంఘం నాయకులు ప్రేమ్ సాగర్, మల్లికార్జున, వంశీ పాల్గొన్నారు.

## ప్రమీలమ్మ మృతికి నివాళులర్పించిన డాలర్స్ దివాకర్ రెడ్డి

**రామచంద్రపురం మేజర్‌న్యూస్** టిడిపి సీనియర్ నాయకుడు కోరగిరి నాయుడు తల్లి ప్రమీలమ్మ మృతదేహానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి నివాళులర్పించారు ఆమె మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు అనంతరం ప్రమీలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడు వారి కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లెక్కలు సురేందర్ నాయుడు లెక్కల మహేష్ నాయుడు ఏటుకూరు బాల వీరయ్య నాయుడు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బలిజ భవన నిర్మాణానికి రూ. 3.40 కోట్ల

# నిధులు మంజూరు చేయాలి

### ప్రిన్సిపల్ సెక్రటరీని కలసి కోరిన డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం



**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుపతిలో బలిజ భవన నిర్మాణానికి 3.40 కోట్ల నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్యనారాయణను రాష్ట్ర బలిజ భవన్ డెవలప్మెంట్ సొసైటీ నేత, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం విన్నవించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుపతిలో ఎన్నో ఏళు ్లగా నిలచిపోయిన బలిజ భవన్ నిర్మాణానికి నిధులను కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరామన్నారు. తనతో పాటు బలిజ భవన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు వసంతం శ్రీనివాసులు సెక్రెటరీ పల్లూరు చిన్న రాయల్ పలువురు ప్రతినిధులు కలిసి విన్నవించడం జరిగిందన్నారు అంతే. బలిజ సామాజిక వర్గ అభివృద్ధి కోసం వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో సభ్యులు కార్యదర్శి పల్లూరు చిన్న రాయలు చేస్తున్న నిరంతర కృషిని వారి అంకితభావాన్ని ఈ సందర్భంగా నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. అందుకు స్పందించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్యనారాయణ వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బలిజ సామాజిక వర్గ ప్రతినిధిగా డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం బలిజ భవన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు వసంతం శ్రీనివాసులు కార్యదర్శి చిన్న రాయల్ చేస్తున్న ఈ పోరాటం పట్ల స్థానిక బలిజ సామాజిక వర్గ నేతలు హర్షం వ్యక్తం చేశారు.



## ఎస్పీడీసీఎల్ సీఎండిని కలిసిన ఏపీఇసిఇఎ నాయకులు

**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్** గురువారం ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీ ఈసీఈఏ జి -3045) రాష్ట్ర కమిటీ అలాగే తిరుపతి జిల్లా కమిటీ నాయకులు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటిని ఆయన చాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీ ఈసీఈఏ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను సీఎండీకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్లుగా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ సిఎండి దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ముఖ్యంగా కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణ, సర్వీస్ ఇన్సెంటివ్ అమలు, పెయిడ్ హాలిడేస్ మంజూరు, ప్రతినెల ఒకటవ తేదీన జీతాల చెల్లింపు అలాగే సబ్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న కాంటాక్ట్ కార్మికులకు అవసరమైన కనీస సౌకర్యాల కల్పన, సబ్ స్టేషన్ మెయింటినెన్స్ కు అవసరమైన పరికరాల కొరత, విధి నిర్వహణలో మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు కారు నియామకాలు వెంటనే చేపట్టాలన్న అంశం తదితర సమస్యలను సిఎండి దృష్టికి సుధాకర్ తీసుకెళ్లారు. దీనికి సానుకూలంగా స్పందించిన సిఎండి మాట్లాడుతూ.. కాంటాక్ట్ విద్యుత్ కార్మికుల సమస్యలన్నిటిని కూలంకషంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి దివాకర్ రెడ్డి, తిరుపతి ఆపరేషన్ అధ్యక్షుడు గోదేశి వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా జాయింట్ సెక్రెటరీ వెంకటసుబ్బరాజు, శ్రీధర్ పాల్గొన్నారు.